నాగర్ కర్నూల్ ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కోటగిరి

నాగర్ కర్నూలు బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తలు రెచ్చగొట్టే విధంగా ప్రవర్తిస్తే కాళ్ళు పడేస్తా అనడం, కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరు కూడా రోడ్ల మీద తిరుగులేరని బహిరంగంగా హెచ్చరించడం పట్ల బుధవారం కోటగిరి ఉమ్మడి మండలం యువజన నాయకులు కోటగిరి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలి లేని యెడల ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కోటగిరి, పోతంగల్ మండల నాయకులు పుప్పాల అభిషేక్, హన్మంత్,యాదుల్, అగార్కర్,అహ్మద్, అందాన్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

నిజామాబాద్-కామారెడ్డి 1

గురువారం 31 ఆగస్టు 2023

నాయకులపై తప్పుడు కేసులను వెనక్కి తీసుకోవాలి

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

హుజురాబాద్‌లో పర్మిషన్ లేకుండా నడుపుతున్న శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యాన్ని ప్రశ్నించిన పిడిఎస్‌యూ నాయకులపై పెట్టిన తప్పుడు కేసులను వెనక్కి తీసుకోవాలని పిడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యూ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగరంలో శ్రీ చైతన్య స్కూల్ ముందు ధర్నా చేయుటం జరిగింది. అనుమతులు లేవని ప్రశ్నించిన నాయకులపై హుజురాబాద్ లో క్రిమినల్ కేసులు పెట్టించటం సరైంది కాదని అన్నారు. నాయకులపై తప్పుడు కేసులు విరమించుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు ఆర్.గౌతమ్ కుమార్,జిల్లా నాయకులు పవన్, దేవిక, నిఖిల్, సునీల్ ,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బస్సు తిప్పుతున్నా.. భద్రత లేదు



బాన్సువాడ డిపోలో బస్సులు

- ఏండ్లుగా చాలీచాలని వేతనాలతో పని
- తమను ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతున్న ఆర్టీసీ హైర్ బస్సు డ్రైవర్‌లు

నవతెలంగాణ-పిట్లం

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపత్యంలో తమ సేవలను సైతం గుర్తించాలని హైర్(అద్దె) బస్సు డ్రైవర్‌లు కోరుతున్నారు. ఏండ్లుగా చాలీచాలని వేతనాలతో రెగ్యులర్ ఉద్యోగుల మాదిరి పని చేస్తున్న తమను సైతం ఉద్యోగులుగా గుర్తించాలని కోరుతున్నారు. ఇప్పటికీ ఈఎస్ఐ, పీఎఫ్ అమలు కావడం లేదని, ఇతర ఆర్టీసీ సంస్థ బెనిఫిట్స్ అందడం లేదని వాపోతున్నారు.

ఉమ్మడి నిజామాబాద్ రీజియన్ పరిధిలో మొత్తం ఆరు ఆర్టీసీ డీపోలు ఉన్నాయి. నిజామాబాద్ 1,2తో పాటు ఆర్మూర్, బోధన్, కామారెడ్డి, బాన్సువాడ డిపోలకు గాను హైర్ బస్ (అద్దె బస్సులు) సుమారు 200 బస్సులు ఉన్నాయి. వీటికి గాను సుమారు 400 డ్రైవర్‌లు పని చేస్తున్నారు. ఆర్టీసీ తమను గుర్తించకపోదా అన్న ఆశతో వీరిలో కొంత మంది 15 నుంచి 20 ఏండ్లుగా పని చేస్తున్నారు.

హైర్ బస్ డ్రైవర్లుగా చాలీచాలని వేతనముతో పనిచేస్తున్న కార్మికుల పట్ల ప్రభుత్వము ఉదాసీన వైఖరి అవలంబిస్తుంది. ప్రభుత్వం ఇటీవల ఆర్టీసీని ప్రభుత్వ పరం చేసి కార్మికుల ఉద్యోగ భద్రత కల్పించినప్పటికి ఆ తరహాలో ఒకే రంగంలో పనిచేస్తున్న హైర్ బస్ డ్రైవర్ కార్మికుల ఉద్యోగాల భద్రత కల్పించటం లేదని డ్రైవర్‌లు వాపోతున్నారు. ప్రభుత్వ డ్రైవర్ల వేతనాలతో పోల్చితే సగానికి సగం వేతనం వ్యత్యాసంతో హైర్ బస్ డ్రైవర్లు పనిచేస్తున్నారు. ప్రభుత్వ డ్రైవర్లకు ప్రభుత్వము కల్పించే రాయితీ ఫ్యామిలీ పాస్‌లో కుటుంబ సభ్యులందరికీ ఎక్కడికైనా, ఎంత దూరమైన ఫ్రీ రవాణా సౌకర్యం ఉంది. స్పెషల్ ఆఫ్ సౌకర్యము కల్పించారు. ప్రమాదాలు సంభవిస్తే డిపార్ట్మెంటల్ భద్రత కలిగిస్తుంది. హైర్ బస్ డ్రైవర్లకు కేవలం 25 కిలోమీటర్ల ఉచిత ప్రయాణం డ్రైవర్‌కు మాత్రమే కల్పించారు. కుటుంబ సభ్యులకు ఎలాంటి రవాణా సౌకర్యము కల్పించలేదు. స్పెషల్ ఆఫ్ సౌకర్యము , ఏదైనా ప్రమాదాలు సంభవిస్తే ఆర్టీసి డిపార్ట్మెంటల్ పట్టింపు లేకుండా వ్యవహరిస్తుందన్న ఆరోపణలు ఉన్నాయి. అటు యాజమాన్యం ఇటు ఆర్టీసి మధ్యలో హైర్ బస్ డ్రైవర్లు నలిగిపోతున్నారు. ఓటీ నాలుగు ట్రిప్పులు , స్పెషల్ ఆఫ్ చేస్తే రెండు రోజులు సెలవులు ప్రకటిస్తారు. అదే ప్రభుత్వ డ్రైవర్లకు ఒక ఓటితో పాటు రెండు రోజులు సెలవులు ప్రకటిస్తారు. ఉద్యోగ పరంగా ప్రభుత్వ డ్రైవర్లతోపాటు సమానముగా విధులు నిర్వర్తించినప్పటికీ వేతనముతోపాటు అనేక ప్రభుత్వ రాయితీలను కోల్పోతున్న హైర్ బస్ డ్రైవర్ల పట్ల ప్రభుత్వము స్పందించి ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

మా పట్ల ఉదాసీన వైఖరి

పోశెట్టి యూనియన్ ఉమ్మడి జిల్లా రీజియన్ అధ్యక్షులు



ఉమ్మడి జిల్లా రీజియన్ పరిధిలో 400 మంది హైర్ బస్ డ్రైవర్‌లు పని చేస్తున్నారు. గత 15 , 20 సంవత్సరాల నుంచి పనిచేస్తున్నప్పటికీ చాలీచాలని వేతనముతో కుటుంబాలను వెళ్లదీస్తున్నాం. పిఎఫ్ , ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత లేకుండానే విధులను నిర్వర్తిస్తున్నాం. కనీస భద్రత లేదు. యూనిఫామ్‌లను కూడా ప్రభుత్వం ఇవ్వట్లేదు. మేమే మా సొంత డబ్బులతో యూనిఫామ్ కుట్టించు కుంటున్నాం. బోధన్ నుండి వరంగల్ 550 కిలోమీటర్లు వెళ్లి వస్తే 750 రూపాయల నుండి 800 రూపాయల వరకు చెల్లిస్తున్నారు. ప్రభుత్వ ఆర్టీసీ డ్రైవర్లతో పోలిస్తే కనీస అవసరాలు కూడా అందడం లేదు. రాష్ట్ర ముఖ్యమంత్రి కరుణించి అద్దె బస్సుల డ్రైవర్లను ఆర్టీసీ ఉద్యోగులుగా పరిగణించాలని కోరుతున్నాం.

మాకూ కూడా న్యాయం చేయండి

రమేష్. బాన్సువాడ డివిజనల్ హైర్ బస్ యూనియన్ అధ్యక్షులు



ప్రభుత్వ ఆర్టిసి డ్రైవర్ ఉద్యోగులతో పాటు ఎందులోనూ తక్కువ కాకుండా వారితో సమానంగా విధులు నిర్వర్తిస్తున్నాం. 15 సంవత్సరాల నుండి విధులు నిర్తిస్తున్నప్పటికీ ప్రభుత్వ రిక్రూట్మెంట్ లో అవకాశం కల్పించలేదు. ఆర్టిసి కార్మికులు సమ్మె చేస్తే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం డ్యూటీ చేసి ప్రజలకు అండగా నిలిచాం. ఆర్టీసీ ప్రభుత్వ పరంలో భాగంగా మాకు చోటు కల్పించినందుకు డిపోల వారిగా యూనియన్లను ఏర్పాటు చేసుకుంటున్నాం. రానున్న రోజుల్లో ఆర్టీసీలో భారీగా రిటైర్మెంట్ కాబోతున్న దృష్ట్యా అద్దె బస్సుల డ్రైవర్లకు ప్రభుత్వము స్పందించి అవకాశం కల్పించాలని కోరుతున్నాము.

ప్రమాదాల బారిన పడుతున్నా.. పట్టించుకోవట్లే

సంతోష్ నాయక్ కామారెడ్డి జిల్లా హైర్ బస్ యూనియన్ అధ్యక్షులు



గత 15, 20 సంవత్సరాల నుండి అద్దె బస్సుల డ్రైవర్లుగా విధులు నిర్వర్తిస్తున్నాం. మేము డిపోలకు 30 కిలోమీటర్ల అటవీ ప్రాంతం దూరంలో విధులు నిర్వర్తిస్తున్నాం. ఉదయం మూడు నాలుగు గంటలకు నిద్రలేచి బైక్ పై విధులకు హాజరవుతుంటే అడవి పందులు, వేరే మృగాలకు ఢీకొని గాయాల పాలవుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవట్లేదు. ప్రభుత్వ ఆర్టీసీ డ్రైవర్లకు రాష్ట్రమంతటికి ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండగా అద్దె బస్సు డ్రైవర్లకు డిపో వరకు బస్ పాస్ సౌకర్యము పోవడం మూలాన ప్రమాదాల బారిన పడుతున్నాం. 25 కిలోమీటర్ల వరకే బస్ పాస్ సౌకర్యం కల్పించడం శోచనీయం. ఆర్ఎం డిఎం ఆఫీసులలో గౌరవం లేకుండా పోయింది. ఏమైనా ప్రమాదాలు సంభవిస్తూ సంభవిస్తే కాంట్రాక్టర్ గాని ప్రభుత్వము పట్టించుకోకపోవడంతో హాస్పిటల్ ఖర్చులు మేమే భరించుకుంటూ దుర్భర స్థితిని అనుభవిస్తున్నాం. ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ బస్ డ్రైవర్లతో పాటు ఆర్టీసీలో పనిచేస్తున్న అద్దె బస్సు డ్రైవర్లను ప్రభుత్వంలో విలీనం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

రాజకీయాలు కాదు.. మంచి పనులే శాశ్వతం

- డిగ్రీ కళాశాల ప్రారంభించుకోవడం సంతోషాన్ని కలిగించింది
- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



డిగ్రీ కాలేజీని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతున్న మంత్రి వేముల

నవతెలంగాణ-బాల్కొండ

రాజకీయాలు శాశ్వతం కాదని, మంచి పనులే శాశ్వతమని మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి అన్నారు. బాల్కొండ మండల కేంద్రంలో నూతనంగా మంజూరైన డిగ్రీ కళాశాలను బుధవారం మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి తో కలిసి ప్రారంభించారు. అంతకు ముందు బాల్కొండ గ్రామంలో ప్రజలు,బిఆర్ఎస్ శ్రేణులు బైక్ ర్యాలీతో మంత్రికి అఖండ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడారు.. బాల్కొండకు డిగ్రీ కళాశాల రావడం, ఈ ప్రాంత ప్రజల చిరకాల వాంఛను నెరవేర్చడం తనకు ఎంతో సంతోషం కలిగిస్తోందని అన్నారు. ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొఫెసర్ లింబాద్రి సహకారంతో ఈ సంవత్సరం నుండే అడ్మిషన్లు ప్రారంభించుకున్నామని అన్నారు. 1.ఎస్సారెస్పీ పునరుజ్జీవన పథకం, 2.ప్యాకేజీ 21, 3.భీంగల్ 100 పడకల హాస్పిటల్, 4.బాల్కొండ డిగ్రీ కాలేజీ, 5.కమ్మర్పల్లి, వేల్పూర్ జూనియర్ కళాశాల ఏర్పాటుకు టార్గెట్ పెట్టుకొని మరి సాధించానని అన్నారు. ఎన్నికలో ఇచ్చిన హామీ నెరవేర్చిన తృప్తి మిగిలిందన్నారు. నేను ఎప్పుడూ పేద వాళ్ల దిక్కే ఉంటానని మంత్రి స్పష్టం చేశారు. తన కుటుంబానికి 100 ఎకరాల భూమి 15 మంది పాలేర్లు ఉండేవారని గుర్తు చేశారు. అయినా కూడా తాను వేల్పూర్ ప్రభుత్వ స్కూల్ లో చదువుకున్నానని, ఎస్సీ,బిసి సంక్షేమ హాస్టల్ లో తనకు దోస్తులు ఎక్కువ ఉండేవారని, భోజనం కూడా వారితో హాస్టల్లోనే చేసేవాన్నని, తనకు ప్రొఫెసర్ లింబాద్రి సీనియర్ అని, వారితోనే ఎక్కువ గడిపేవాన్నని అప్పటి రోజులు గుర్తు చేసుకున్నారు. డబ్బుతో దేన్నీ కొనలేమని.. లింబాద్రి గారు విద్యనే నమ్ముకుని నేడు ఉన్నత విద్యా మండలి చైర్మన్ అయ్యాయని కొనియాడారు. యువత అందరు ప్రొఫెసర్ లింబాద్రీ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు.

ఇతర పార్టీలకు రాజకీయం అంటే గేమ్ అని కేసిఆర్ కు నాకు మాత్రం ఒక టాస్క్ అన్నారు. రాజకీయాలు ఎవ్వరికీ శాశ్వతం కాదు...ప్రశాంత్ రెడ్డి ఉన్నప్పుడు ఏం చేసిండు అనేది ముఖ్యం అని అన్నారు. కొంతమంది ఎంతో అల్పంగా మాట్లాడుతున్నారు.. ఎన్నికల ముందు కాలేజి అంటున్నారు. ఎన్నికల తరువాత డిగ్రీ కాలేజీ పోతదా..? అంత కుంచిత మనస్తత్వంతో రాజకీయాలు చేసేవారిని అసలు పట్టించుకోనని అన్నారు. నా మీద ఎంత ఎక్కువ ఆరోపణలు చేస్తే,అంత ఎక్కువ అభివృద్ధి పనులు చేస్తా.. వారికే నష్టం అన్నారు. నోటిఫికేషన్ రేపు అనేవరకు కూడా బాల్కొండ నియోజకవర్గానికి అభివృద్ధి నిధులు తెస్తా అని అన్నారు.

'రాఖీ' సందడి



నవతెలంగాణ-కంతేశ్వర్

జిల్లా కేంద్రంలో రాఖీల పండుగ సందడి నెలకొంది. నగరంలోని కుమార్ గల్లితో పాటు ప్రధాన ప్రాంతాల్లో రాఖీల విక్రయాల సెంటర్‌లు వెలిశాయి. ధరలు గతేడాదితో పోలిస్తే పెరిగినట్టు వినియోగదారులు పేర్కొంటున్నారు. అటు రాఖీ సెంటర్‌లతో పాటు ఇటు స్వీట్ షాప్‌లు సైతం వినియోగదారులతో కిక్కిరిసిపోయాయి.



కుమార్‌గల్లిలో రాఖీలు కొనుగోలు చేస్తున్న మహిళలు

రైతాంగానికి ఉద్యమానికి గర్వించదగన చరిత్ర

- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్



మాట్లాడుతున్న మూడ్ శోభన్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

తెలంగాణ రైతాంగ ఉద్యమానికి గర్వించదగన చరిత్ర ఉందని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ అన్నారు. నాందేవ్ వాడలోని రైతుసంఘం కార్యాలయంలో జరుగు తున్న రైతు సంఘం ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తరగతులలో రైతాంగ ఉద్యమాలు - విశిష్టత అనే అంశంపై ఆయన మాట్లాడారు. బ్రిటిష్ కాలంలో సామ్రాజ్యవాద పెత్తనానికి వ్యతిరేకంగా దేశ స్వాతంత్రం కోసం పోరాడుతూనే భూస్వామ్య పీడనకు వ్యతిరేకంగా కాడి, మేడి పట్టారని అన్నారు. జమీందారీ వ్యవస్థను నిర్మూలించి రైతుకే భూమిపై సర్వహక్కులు అందేలా పోరాటాలు చేసిందని అన్నారు. బాంచన్ దొర నీ కాల్మొక్త అనే తెలంగాణ రైతు జూలు విధించి నిజాం నిరంకుశ కోరల్ని పీకి దున్నేవాడిదే భూమి అంటూ గర్జించిందన్నారు. ముల్లు గర్ర పట్టిన రైతే తుపాకి పట్టి శత్రువుల్ని పారదోలాడని అన్నారు. మిలటరీని ఎదుర్కొని ఉద్యమించాడని గుర్తు చేశారు. జమీందారీ రద్దు తో పాటు భూమిపై హక్కులు ఇవ్వాలని ఇవ్వాల్సి వచ్చిందని, సీలింగు చట్టాలు తెచ్చాయని, కౌల్దారి రక్షణ చట్టాలు తేవాల్సి వచ్చిందని, బంజారా భూములు పంపకం చేపట్టిందని అన్నారు. నాగార్జున సాగర్, పోచంపాడు, శ్రీశైలం వంటి భారీ నీటిపారుదల ప్రాజెక్టులు వచ్చాయంటే అది రైతు ఉద్యమాల చలవే అని అన్నారు. ప్రపంచీకరణ వ్యవసాయాన్ని చిన్నాభిన్నం చేసిన ఫలితంగా రైతాంగం అప్పులపాలై దివాలా తీసి ఆత్మహత్యలకు పాల్పడ్డారని అన్నారు. రైతుల ఆత్మహత్యలకు మూలమైన ఆర్థిక సంస్కరనలకు వ్యతిరేకంగా పోరాడుతూనే చనిపోయిన కుటుంబాలను ఆదుకోవాలని ఉద్యమాలు చేసిన ఫలితంగా రుణమాఫీ పథకం తీసుకురావాల్సిన పరిస్థితిలోకి ప్రభుత్వాలను నెట్టిందని అన్నారు. విద్యుత్తు సవరణలను వ్యతిరేకిస్తూ పోరాటం చేయడం ఫలితంగానే ఉచిత విద్యుత్ అమలవుతుందని గుర్తు చేశారు.

సుదీర్ఘ రైతు ఉద్యమ ప్రస్థానం త్యాగాలతో పునీతమైనదని అన్నారు. పాలకవర్గాల తర్కశత్వానికి ఎందరో రైతు బిడ్డలు బలయ్యారని అన్నారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4,000 మంది నేలకొరిగారని అన్నారు. భూమికోసం కూలి కోసం కౌలు తగ్గింపు కోసం గిట్టుబాటు ధరల కోసం విద్యుత్ చార్జీల పెంపుదలకు వ్యతిరేకంగా సాగిన పోరాటాల్లో అనేకమంది అసువులు భాషారని అన్నారు. ఢిల్లీలో రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేయడంలో రైతాంగం పోరాటం చారిత్రాత్మకమై నదని కొని ఆడారు. వ్యవసాయాన్ని కార్పొరేట్లకు అప్పగించడం కోసం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం అడుగులు వేస్తుందని అన్నారు. రానున్న కాలంలో ప్రగతిశీల ఉద్యమాలకు శక్తులకు ఊపునిచ్చే ఉద్యమాలు రావడంలో సందేహం లేదన్నారు. ఇది మరీ రైతాంగ ఉద్యమాలను మరింత సంఘటిత పరుస్తుందన్నారు. రానున్న కాలంలో ఎలాంటి పరిణామాన్ని అయినా దీటుగా ఎదుర్కొనే విధంగా రైతు సంఘాన్ని తీర్చిదిద్దాలన్నారు. చరిత్ర నుండి అనుభవాలు గుణపాటాలు తీసుకొని రైతు సంఘం మరింత ముందుకు పోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం గంగాధరప్ప, పల్లపు వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు భూమన్న, దేవేందర్ సింగ్, నిరడి గంగమని, ముతెన్న, సాయిలు, గణేష్, గంగారాం తదితరులు పాల్గన్నారు.

కదలిన అధికారులు.. తొలగిన మురుగు

- నవతెలంగాణ కథనం ఎఫెక్ట్



కార్మికులతో మురుగు తొలగింపజేస్తున్న అధికారులు

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండల కేంద్రంలోని ఏడవ వార్డులో మురికి కాలువలో చెత్తాచెదారం చేరి నీరు నిలవడంతో వార్డులో దుర్గంధం వ్యాప్తి చెందడం అందులో దోమలు తయారై ప్రజలకు కుట్టడంవలన అనారోగ్యానికి గురవుతున్నారని బుధవారం ప్రచురమైన కథనానికి మండల పంచాయతీ అధికారి మహబూబ్ స్పందించి వెంటనే మురికి కాలువను శుభ్రం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శి హనుమంతరావుకు ఆదేశించారు. గ్రామపంచాయతీ పారిశుద్ధ సిబ్బందితో కార్యదర్శి హనుమంతరావు పేరుకుపోయిన చెత్తాచెదారం తొలగించి మురికి కాలువలో నీరు నిలవకుండా పనులు చేయించారు. గ్రామంలోని రెండు, మూడు తదితర వార్డుల్లో ఎక్కడ నీరు నిలవకుండా పనులు చేపడతామని నిల్వ ఉన్న నీటిలో ఆయిల్ బాల్స్ వేసి దుర్గంధం వ్యాప్తి చెందకుండా మురికి కాలువ పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి దోమల నివారణకు చర్యలు చేపడతామని కార్యదర్శి అన్నారు.

1న మహాధర్నాను విజయవంతం చేయాలి

- యూఎస్‌పీసీ జిల్లా స్టీరింగ్ కమిటీ పిలుపు

నవతెలంగాణ-కంతేశ్వర్

ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్‌పీసీ) రాష్ట్ర కమిటీ ఇచ్చిన ఉద్యమ పిలుపులో భాగంగా సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని యూఎస్‌పీసీ జిల్లా కమిటీ పిలుపునిచ్చింది. ఉపాధ్యాయులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలని జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యులు బాలయ్య, సత్యనారాయణ, సురేష, సుధాం, రాజన్న, రమేష్, భోజన్న బుధవారం సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఫలితంగా ప్రభుత్వ విద్య నిర్లక్ష్యానికి గురై రోజురోజుకు నిర్వీర్యం అవుతుందని, రాష్ట్రవ్యాప్తంగా 22 వేల ఉపాధ్యాయ ఖాళీలు ఉండగా స్వయంగా ముఖ్యమంత్రి శాసనసభలో 16 వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేస్తామని హామీ ఇచ్చి నేడు 5 వేల 89 పోస్టులకు మాత్రమే నోటిఫికేషన్ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయించడం నిరుద్యోగ ఉపాధ్యాయులను మోసగించడమే అవుతుందని పేర్కొన్నారు. తొమ్మిదేళ్లుగా పదోన్నతులు నిర్వహించక ఐదేళ్లుగా బదిలీలు చేపట్టక, ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన 5571 ప్రధానోపాధ్యాయుల పోస్టులకు ఉత్తర్వులు వెలువరించక పోవడం, పండిట్, పీఈటీల అప్ గ్రే డేషన్ ఉత్తర్వులు ఇవ్వకపోవడం తదితర సమస్యలు పెండింగ్‌లో ఉన్నట్టు తెలిపారు. సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, 317 జీవో బాధితులకు న్యాయం చేయాలని, ప్రభుత్వం వద్ద పెండింగ్ లో ఉన్న బిల్లుల చెల్లింపు తక్షణమే చేపట్టాలని, సర్వ శిక్ష అభియాన్ పరిధిలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులందరిని రెగ్యులర్ చేయాలని, మొదలైన డిమాండ్లతో మహాధర్నా చేపట్టనున్నట్టు తెలిపారు.

అట్రాసిటీ కేసుల్లో దర్యాప్తు వేగవంతం చేయాలి

- సకాలంలో చార్జ్ షీట్ దాఖలు చేయాలి
- విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో కలెక్టర్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు వీలుగా కేసుల దర్యాప్తును వేగవంతంగా పూర్తి చేసి నిర్ణీత గడువులోపు చార్జ్ షీట్ దాఖలు చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అట్రాసిటీ కేసుల పురోగతి పై నిజామాబాద్, బోధన్, ఆర్మూర్ డివిజన్‌ల వారీగా కలెక్టర్ సమీక్షించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన చర్యల గురించి అడిగి తెలుసుకున్నారు. బాధితులకు సత్వర న్యాయం జరిగేందుకు వీలుగా పకడ్బందీగా దర్యాప్తు జరిపి పూర్తి ఆధారాలను సేకరించి సకాలంలో చార్జ్ షీట్ ఫైల్ చేయాలన్నారు. పోలీస్, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. బాధితులకు ప్రభుత్వం తరపున అందించాల్సిన ఆర్థిక సహాయాన్ని సకాలంలో అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. పోలీస్ శాఖ ద్వారా అందించాల్సిన నివేదికలను సత్వరమే పంపించాలని, తద్వారా పెండింగ్‌లో ఉన్న బాధితులకు కూడా ఎక్స్ గ్రేషియా అందించే ఏర్పాటు చేస్తామని జిల్లా పోలీసు కార్యాలయ అధికారులకు సూచించారు. పెండింగ్ ట్రయల్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, అట్రాసిటీ కేసుల్లో నిందితులు తప్పించు కోకుండా వారికి తగిన శిక్షపడేలా పూర్తి ఆధారాలు సేకరించి న్యాయ స్థానంలో సమర్పించాలని అన్నారు. సమావేశంలో చర్చించిన అంశాలు, తీసుకున్న నిర్ణయాలను తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ పి.యాదిరెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అభివృద్ధి అధికారిణి శశికళ, ఏసీపీ కిరణ్ కుమార్, ఆర్డీవో రాజేంద్రకుమార్, డీటీడబ్ల్యూఓ నాగూరావు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ రషీద్ తో పాటు సంబంధిత శాఖల అధికారులు, విజిలెన్సు అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

యూరియాకు కొరత లేదు

- జెడిఏను సన్మానించిన ఐడిసిఎంఎస్ చైర్మన్



జేడీఏను సన్మానిస్తున్న ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబర్ మోహన్

నవతెలంగాణ-డిచ్‌పల్లి

జిల్లాలో యూరియా కు కొరత లేదని జిల్లా వ్యవసాయాధికారి వాజీద్ హుస్సేన్ అన్నారు. ఇందల్‌వాయి మండలం లోని నల్లవెల్లి గ్రామంలో సహకార సొసైటీలో యూరియా నిలువలను జిల్లా వ్యవసాయ అధికారి వాజీద్ హుస్సేన్, నిజామాబాద్ రూరల్ సహాయ వ్యవసాయ సంచాలకులు పిండి. ప్రదీప్ కుమార్‌కు బుధవారం ఆకస్మికంగా సందర్శించి వివరాలను సహకార సొసైటీ సిఈఓ తేజాగౌడ్ ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వాజీద్ హుస్సేన్ మాట్లాడుతూ యూరియా జిల్లాలో తగినంత నిల్వ ఉందని రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు. ఈపిఓఎస్ క్లియర్ చేయాలని సొసైటీ కార్యదర్శికి తేజాగౌడ్‌కు సూచించారు. నూతనంగా జిల్లా వ్యవసాయ అధికారిగా నియామకం అయి వచ్చిన ఆయనకు సొసైటీకి వచ్చిన ఉమ్మడి జిల్లాల ఐడిసిఎంఎస్ చైర్మన్ సాంబార్ మోహన్ ఇరువురికి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రవీణ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీహరి, సతీష్, ప్రకాశ్ గౌడ్, సొసైటి సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్
2
గురువారం 31 ఆగస్టు 2023

కాంగ్రెస్ పార్టీలో చేరిన యూత్ సభ్యులు

నవతెలంగాణ-మోర్తాడ్



మండలం పాలెం గ్రామానికి చెందిన పలు యువజన సంఘ సభ్యులు బుధవారం సునీల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో అయ్యారు. పాలెం గ్రామానికి చెందిన యంగ్ బ్రదర్స్ యూత్ సభ్యులు 40 మంది చేరారు. నిరుద్యోగ వ్యవస్థ నిర్మూలన చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని యువజన సంఘాలు యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరికకు ఉత్సాహం చూపిస్తున్నారని అన్నారు. వారికి కండువా కప్పి పార్టీలోకి స్వాగతం పలికారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పల్లెప్రకృతి వనంలో బోరు మోటార్ చోరీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

పల్లె పకృతి వనం లో ఉన్న బోర్ మోటార్ ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించుకు పోయారని తిర్మన్ పల్లి ఎంపిటిసి చింతల దాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీ దర్ బుధవారం తెలిపారు. గ్రామ పంచాయతీ పరిధిలోని కెజిబివి పాఠశాల వద్ద పల్లె పకృతి వనం ను ఏర్పాటు చేశామని, కొద్ది దూరంలో ఉన్న కెజిబివిలో బోర్ లేకపోవడం తో ప్రకృతి వనంలో ఉన్న బోర్ మోటార్ నుండే అనునిత్యం నీటిని అందజేస్తామని చెప్పారు.మంగళవారం సాయంత్రం వరకు ఉన్న బోర్ మోటార్ బుధవారం ప్రకృతి వనం కు వెళ్ళి చూడగా లేదన్నారు. దీనిపై ఎస్ఐ మహేష్ కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బోర్ మోటార్ ను ఎత్తుకెళ్లిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు పేర్కొన్నారు.

పాఠశాలల్లో రాఖీ పండుగ వేడుకలు

నవతెలంగాణ-విలేకరులు



ఎడపల్లి: రాఖీలు పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్‌వారు



నిజామాబాద్ నగరంలోని హోవార్డ్స్ స్కూల్‌లో..



కమ్మర్‌పల్లి: రాఖీలు కట్టుకుంటున్న విద్యార్థినులు

ఎడపల్లి: మండలంలోని మంగళ్ పహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఎడపల్లి ఆధ్వర్యంలో బాలబాలికలకు రాఖీలు పంపిణీ చేశారు. నేను నీకు రక్ష.. నీవు నాకు రక్ష మనమిద్దరం దేశానికి రక్ష అంటూ బాల బాలికలు నినాదాలు చేశారు. కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఎడపల్లి అధ్యక్షురాలు మెర్సి, పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు దుర్గారావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, రాములు, అఖిలొద్దిన్, క్లబ్ ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు

మోపాల్:మంచిప్ప గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో జై భారత్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ నిర్వహించారు. సోదరీ సోదరీమణులు ఒకరికి ఒకరు రక్షగా ఉంటూ నిర్వహించే కార్యక్రమం మన ఆచార వ్యవహారాలను కాపాడాల్సిన బాధ్యత మన పైన ఉందని యూత్ అధ్యక్షులు సాయిరాం అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగదీష్ యాదవ్ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు నవీన్, జయభారత్ యూత్ అసోసియే షన్ అధ్యక్షులు నాయుడు సాయిరాం, జలపాత్ రావు, ప్రధానోపాధ్యాయులు గోపాల చారి, హెచ్ఎం భూక్యా శోభ, ఉపాధ్యాయులు, యువజన సంఘాల సభ్యులు పాల్గొన్నారు

ఆర్మూర్ :పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని జర్నలిస్ట్ కాలనీలో ఆత్రేయ పాఠశాలలో విద్యార్థులందరూ రాఖీ కట్టుకొని స్వీట్లు పంచుకున్నారు. పాఠశాల డైరెక్టర్ మాధురి మాట్లాడుతూ.. కనుమరుగవుతున్న అనుబంధాలు పటిష్టంగా, పదిలంగా కాపాడుకుంటూ సమాజంలో అందరూ కలిసిమెలిసి బతకాలని అన్నారు. చిన్నప్పటినుండే విద్యార్థులకు సాంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలు తెలుపుతూ విద్యాబోధన జరపడం తమ లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నరేష్ ఉపాధ్యాయులు వంశీ, శ్రావణ్, మౌనిక, రాణి, రాకేష్, ప్రణీత, స్రవంతి, అమూల్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ముప్కాల్: మండలంలోని వేంపల్లి గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో రాఖీ పండుగ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో వేంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, ఎస్ఎంసీ ఛైర్మన్ పిప్పెర గణేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

కమ్మర్‌పల్లి:మండల కేంద్రంలోని భాషిత జూనియర్ కళాశాలలో రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఒకరినొకరు రాఖీలు కట్టుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పిన్సిపల్ రాజశేఖర్ మాట్లాడుతూ.. రాఖీ పండుగ సోదరీ సోదరుల ప్రేమానురాగాలకు ప్రతీక అని అన్నారు.

మంత్రిని కలిసిన పద్మశాలీ సంఘు సభ్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన పద్మశాలి సంఘం సభ్యులు రాష్ట్ర రోడ్లు భవనాలు, గృహ నిర్మాణ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు. బుధవారం వేల్పూర్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో కలిసి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. నర్సాపూర్ గ్రామానికి పద్మశాలి సంఘానికి కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని వినతి పత్రంలో కోరారు. ఇందుకు మంత్రి సానుకూలంగా స్పందించి త్వరలోనే సంఘ భవన నిర్మాణానికి నిధులు అందజేస్తామని హామీలు ఇచ్చారని తెలిపారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు చింత తిరుపతి, నర్సాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కట్టా రాజ్ కుమార్, సంఘ సభ్యులు, కమ్మర్ పల్లి పద్మశాలి సంఘం గ్రామ శాఖ కోశాధికారి అన్నం గణపతి రామ్, తదితరులు పాల్గొన్నారు.

టెండర్ దక్కిచ్చుకున్న పలువురు

నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

మాధవ నగర్‌లోని సాయిబాబా మందిరంలో లడ్డు తయారు చేయుటకు ఒక కేజీకి 70రూపాయలు, పులిహోర తయారు చేయుటకు ఒక కేజీకి 40 రూపాయలు మంచి జమున మదనపల్లి కి వంట చేయుట సప్లై చేయుటకు ఒక క్వింటాల్‌కు ఎస్ ప్రభాకర్ గురువారం వంట చేయుటకు 3000 రూపాయలకు టెండర్ దక్కించుకున్నారు. నారా గౌడ్ కూరగాయలు సప్లై చేయుటకు 1800, మురళి ఇస్తరాకులు, కవర్ గ్లాసులు సప్లై చేయటకు, నాగల ట్రేడర్స్ వారికి 4170కి టెండర్ సొంతం చేసుకున్నారు. నైట్ వాచ్మెన్ సెక్యూరిటీ గా సార్ సెక్యూరిటీ సర్వీస్ వారికి రూపాయలు 15500, టెంట్ సామాన్ సప్లై చేయుటకు డి భీమ్ రావు కి 7700 రూపాయలు తక్కువ కోట్ చేసినందుకు వారికి ఇచ్చినట్టు ఈఓ రవిందర్ తెలిపారు

ఎస్‌డిఎఫ్ నిధులు అందజేత



నిధులు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-మోపాల్

25 లక్షల రూపాయల విలువగల ఎస్‌డీఎఫ్ ప్రొసిడింగ్ పత్రాలను బుధవారం రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ గ్రామీణ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జడ్పిటిసి శ్రీ బాజీరెడ్డి జగన్మోహన్ కుల సంఘ సభ్యులకు పంపిణీ చేశారు. మండలంలోని పాంగ్ర డివిజన్4 ద్వారకా గ్రూప్ బిల్డింగ్ గీతా భవన్‌కోసం 5 లక్షల రూపాయల ఎస్ డి ఎఫ్ నిధులు అందజేశారు. కమ్యూనిటీ సోదరులు తమ సొంత స్థలంలో భవన నిర్మాణం చేసుకుంటామని ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్ గారిని కలిసి కోరారు. ఈ మేరకు ఆయన నిధులనుండి కేటాయిస్తూ ప్రొసీడింగ్ ఆర్డర్స్ పత్రాలను సంబంధిత కుల సంఘ సభ్యులకు పంపిణీ చేశారు.

మండల స్థాయి క్రీడలకు రండి

ఎమ్మెల్యే బాజిరెడ్డికి వీడీసీ ఆహ్వానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి



ఎమ్మెల్యేకు ఆహ్వానిస్తున్న వీడీసీ సభ్యులు

సెప్టెంబర్ 11, 12, 13 తేదీల్లో నిర్వహించే మండల స్థాయి క్రీడలకు ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఇందల్ వాయి మండలంలోని ఇందల్ వాయి గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు బుధవారం ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్‌ను కోరారు. నగరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సంఘం ప్రతినిధులు బుధవారం ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డికి ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ తప్పకుండా మండల స్థాయి క్రీడలకు హాజరవుతానని హామీనిచ్చారు. ఆయనను కలిసిన వారిలో ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్ , మండల అధ్యక్షులు చిలువేరి దాస్, ఎంపీటీసీ మారంపల్లి సుధాకర్, విండో చైర్మన్ చింతల పల్లి గోవర్ధన్ రెడ్డి, వీడీసీ అధ్యక్షులు కుమ్మరి మోహన్, మాజీ ఎంపీటీసీ గంగాధర్ గౌడ్, హెచ్ఎం సూర్యనారాయణ, పాఠశాల చైర్మన్ నామాల గంగాధర్, మాజీ వైస్ ఎంపీపీ ముత్తెన్న, వీడీసీ సభ్యులు ఎం. శ్రీనివాస్, రూరల్ ఎస్సీసెల్ కన్వీనర్ పాశంకుమార్, గౌడ సంఘం నాయకులు ప్రసాద్ గౌడ్, పీఈటీ రాజకుమార్ తదితరులున్నారు.

బిఎల్‌ఓ సర్వేల నుండి ఆశావర్కర్లను మినహాయించాలి

- బీఎల్‌ఓ డ్యూటీలు చేయకుంటే మెమోలు ఇస్తామని బెదిరింపులా?
- సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్

నవతెలంగాణ-కంఠేశ్వర్



ఎమ్మెల్యేకు ఆహ్వానిస్తున్న వీడీసీ సభ్యులు

బీఎల్ఓ సర్వేల నుండి ఆశావర్కర్లను మినహాయించాలని బిఎల్ఓ డ్యూటీలు చేయకుంటే మెమోలు ఇస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ చేశారు. బుధవారం కలెక్టర్ కార్యాలయం వద్ద బీఎల్ఓ డ్యూటీలు చేసేదిలేదని ఆశా వర్కర్లు నిరసన కార్యక్రమం నిర్వహించి అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఓ ప్రశాంత్ రెడ్డికి, డిఎంహెచ్ఓ కార్యాలయం లో ఏవో గంగాధర్‌కి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ..బీఎల్ఓ డ్యూటీ లో ఉన్నప్పుడు ఆశా వర్కర్లకు డెలివరీ కేసులు సందర్భంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కరోనా కాలంలో ప్రజల ప్రాణాలు కాపాడిన మహిళ సైనికులు ఆశా కార్యకర్తలు అని అన్నారు. కంటి వెలుగు, లెప్రసీ, మలేరియా, టిబి గుర్తింపు కార్యక్రమంలో అత్యున్నత పాత్ర వహించారని తెలిపారు. కానీ వారికి బిల్లులు మంజూరు చెయ్యలేని స్థితిలో తెలంగాణ ప్రభుత్వం ఉందని, మనసున్న మహారాజుకి చేసిన పనికి బిల్లులు ఇవ్వకుండా కడుపులు ఎండబెట్టడం ఎలాంటి మనస్సో గుర్తించాలని అన్నారు. కార్యక్రమంలో సుకన్య లలిత రాధా రేణుక స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

మంత్రి, ఎమ్మెల్యే, అధికారులకు రాఖీ కట్టిన మహిళలు



కంఠేశ్వర్ :కలెక్టర్‌కు రాఖీ కడుతున్న విద్యార్థులు



ఏర్గట : మంత్రికి రాఖీ కడుతున్న మాజీ జడ్పీటీసీ



కంఠేశ్వర్ : రాఖీ కడుతున్న మహిళా ఉద్యోగులు

నవతెలంగాణ-విలేకరులు

ఏర్గట్ల:రాఖీ పండగను పురస్కరించుకుని వేల్పూర్‌లోని ప్రశాంత్‌రెడ్డి నివాసంలో అప్పటి ఏర్గట్ల, మోర్తాడ్ ఉమ్మడి మండలాల మాజీ జడ్పీటీసీ అమితా పూర్ణానందం మంత్రి ప్రశాంత్ రెడ్డికి బుధవారం రాఖీ కట్టారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పూర్ణానందం పాల్గొన్నారు.

కంఠేశ్వర్:నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాలకు నిజామాబాద్ మెప్మా ఆర్పీ ఉద్యోగులు, డబ్ల్యుడిసి మహిళా ఉద్యోగులు నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా బుధవారం కలిసి రాఖీ కట్టారు. రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

కంఠేశ్వర్ :మహిళా శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో రక్షాబంధన్ బుధవారం ఘనంగా నిర్వహించారు. బాల సదన్ పిల్లలు నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అడిషనల్ కలెక్టర్ యాదిరెడ్డి, చిత్రా మిశ్రా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్, ఎమ్మెల్యే బిగాల గణేష్ గుప్తా కి బేటి బచావో బేటి పడావో లోగో రాఖీలను కట్టారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ సూపరిండెంట్ మహిళా సాధికారత కేంద్రం జిల్లా సమన్వయకర్త బాల సదన్, సూపరింటెండెంట్ మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది, బాలసదన్ విద్యార్థినిలు పాల్గొన్నారు.

కేసిఆర్ సర్కార్ సంక్షేక కార్యక్రమాలు ప్రతి గడపకు తీసుకెళ్లాలి

- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



మంత్రిసమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పలు పార్టీల నాయకులు

నవతెలంగాణ-వేల్పూర్

కేసీఆర్ జనరంజక పాలన, సంక్షేమ కార్యక్రమాలు,బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై మోర్తాడ్ మండలం కేంద్రం, సుంకేట్, శెట్పల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బిజెపి నాయకులు, తటస్థులు వేల్పూర్ మండలం పోచంపల్లి, జానకం పెట్, అక్లూర్ కాంగ్రెస్, బిజెపి నుండి కమ్మర్పల్లి వడ్డెర సంఘం సభ్యులు సుమారు వెయ్యి మంది బుధవారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. కేసీఆర్ సర్కార్ సంక్షేక కార్యక్రమాలు ప్రతి గడపకు వివరిస్తూ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని బిఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆయా మండల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రాగానే పెన్షన్ రూ.4 వేలు ఇస్తం




మాట్లాడుతున్న సునీల్‌కుమార్

నవతెలంగాణ-బాల్కొండ

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వృద్ధులకు,వికలాంగులకు, ఒంటరి మహిళలకు అన్ని రకాల పింఛన్లు 4వేల రూపాయలు అందిస్తామని ముత్యాల సునీల్‌కుమార్ అన్నారు. మండలంలోని వన్నెల్ బి, బోదెపల్లి గ్రామాల్లో పల్లె పల్లెకు గుండె గుండెకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాన్ని బుధవారం కాంగ్రెస్ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రతీ ఇంటికీ వెళ్ళి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నిలబడుతున్న తనను గెలిపించాలని అభ్యర్థించారు. పదేళ్లలో ప్రజలు విపరీతమైన కష్టాలను ఎదుర్కొన్నారని, ఈ అవినీతి పాలన నుండి విముక్తి చేసే బాధ్యత తమదేనని అన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సిసి డ్రైనేజీ పనులను ప్రారంభం

నవతెలంగాణ:-రెంజల్



పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్

మండలంలోని బాగేపల్లి గ్రామంలో బుధవారం సిసి డ్రైనేజీ పనులను సర్పంచ్ పాముల సాయిలు ప్రారంభించారు. 15 ఆర్థిక సంఘం నిధుల నుంచి రెండు లక్షల రూపాయలు మంజూరు కావడంతో అట్టి నిధులతో ఇందిరమ్మ కాలంలో 80 మీటర్లు, బాగేపల్లి గ్రామపంచాయతీ ముందు 20 మీటర్ల సిసి డ్రైనేజీ పనులను ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో పలువురి యువకుల చేరికలు

నవతెలంగాణ-డిచ్‌పల్లి



బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువాలు వేస్తున్న ఎమ్మెల్యే

ఇందల్ వాయి మండలంలోని గన్నారం గ్రామానికి చెందిన సుమారు వందమంది యువకుల బీఆర్ఎస్ పార్టీలో బుధవారం చేరారు. ఆర్టీసీ చైర్మన్ నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ సమక్షంలో పార్టీ మండల అధ్యక్షులు చిలువేరి గంగా దాస్ ఆధ్వర్యంలో చేరారు. వారందరికీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ గులాబీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం, రూరల్ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ చేస్తున్న పనులకు అకర్షితులమై బీఆర్ఎస్‌లో చేరినట్లు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత సీఎం కేసీఆర్, బాజిరెడ్డి గోవర్ధన్ లు ఇంకా అభివృద్ధి చేస్తారనే పూర్తి నమ్మకం ఉందని వారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బాదవత్ రమేష్ నాయక్, రూరల్ ఎస్సీ సెల్ కన్వీనర్ పాశం కుమార్, బోడ్డు గంగాధర్, తాళ్ల గంగాధర్ గౌడ్, రవి, పట్టేపురం గంగాధర్, సతీష్ కుమార్, అవసుల రాజేష్, గ్రామ శాఖ అధ్యక్షులు గంగాధర్, గణేష్ కుమార్ ,వీడియో గంగాధర్, నాయిని అశోక్, బొడ్డుల సతీష్ ,వడ్ల శ్రీనివాస్, హౌస్ల రఘు, ఆవుల మైపాల్, మంగలి నరేందర్, దోమకొండ రంజిత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రెడ్డికా ఆత్మగౌరవ భవనానికి భూమి పూజ



భూమిపూజలో పాల్గొన్న నాయకులు

నవ తెలంగాణ- నవీపేట్

సంచార జాతుల ఆత్మగౌరవ సముదాయాల భూమి పూజలో భాగంగా తెలంగాణ రెడ్డిక కుల ఆత్మగౌరవ భవన భూమి పూజ కార్యక్రమాన్ని హైదరాబాదులోని ఉప్పల్ బాగాయత్ లో బీసీ కమిషన్ చైర్మన్ వకులాభరణం కృష్ణమోహన్, ఎంబీసీ కార్పొరేషన్ సీఈవో అలోక్ కుమార్ బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో సంచార జాతుల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ పద ఎకరాల భూమి, పది కోట్లు కేటాయించడం జాతుల అదృష్టమని అన్నారు. సంచార జాతుల ప్రతినిధులతో కలిసి భవన నిర్మాణంపై చర్చించి అన్ని కులాలకు అనుకూలంగా నిర్మించుకుందామని అన్నారు, కార్యక్రమంలో రెడ్డికా కులస్తులు, ఎంబీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, కార్యనిర్వాహక అధ్యక్షులు అశోక్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పంతులు అరుణ్, ఎంపీటీసీ సాయి రెడ్డి, యంచ సర్పంచ్ కొట్టాల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

18నిండినవారికి ఓటరుగా నమోదు చేయించాలి

నవతెలంగాణ-ఏర్గట్ల

18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటు హక్కు నమోదు చేయించాలని తహసీల్దార్ మహమ్మద్ యూసుఫ్ అన్నారు. బుధవారం తహసీల్దార్ కార్యాలయంలో బూత్ లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... వచ్చిన దరఖాస్తులను ఎప్పటికప్పుడు విచారణ చేసి బీఎల్ఓ యాప్ లో ఆన్లైన్ చేయాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ 2,3 తేదీల్లో ఓటరు నమోదు కార్యక్రమం ఉన్నందున అందరూ బూత్ లెవల్ అధికారులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్ఐ సదానందం, బూత్ లెవల్ అధికారులు పాల్గొన్నారు.

సమ్మె విచ్ఛిన్నానికి ప్రయత్నం చేస్తే పోరాటాలను ఉధృతం చేస్తాం

- ఏఎన్ఎంలకు షోకాజ్ నోటీసులు ఉపసంహరించుకోవాలి :సీఐటీయూ

నవతెలంగాణ కంఠేశ్వర్



వినతిపత్రం అందజేస్తున్న ఆశాలు

సమ్మె చట్టబద్ధమైనదని, విచ్ఛిన్నం చేయడానికి ప్రభుత్వం, అధికారులు ప్రయత్నం చేసే పోరాటాలను ఉధృతం చేస్తామని, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఏఎన్ఎంలకు షోకాజ్ నోటీసులు ఉపసంహరించుకోవాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. నిజామాబాద్‌లో డిఎంహెచ్ఓకు షోకాజ్ నోటీసులపై వినతి పత్రం అందజేశారు. సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ.. ఏఎన్ఎంలు 20 సంవత్సరాలుగా కాంట్రాక్టు పద్ధతిలో ఎంపీహెచ్ఎ పని చేస్తున్నారని, తమను యధావిధిగా రెగ్యులర్ చేయాలని, వేతనాలు పెంచాలని, సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గత కొంతకాలంగా దశలవారీ పోరాటాలు చేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మల్యాల గోవర్దన్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి షోకాజ్ నోటీసులు ఉపసంహరించుకొని సమస్యలు పరిష్కరిస్తే ఏఎన్ఎంలు విధులకు హాజరవుతారని తెలిపారు. కార్యక్రమంలో కవిత పుష్ప లలిత ప్రమీల సావిత్రి విజయ లక్ష్మీ గంగామణి రాణి పాల్గొన్నారు.

పద్మశాలీ శంఖారావం విజయవంతం చేయండి

నవతెలంగాణ - ముప్కాల్

సెప్టెంబర్ 3న రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కేంద్రంలోని సరూర్ నగర్ లో జరిగే 'పద్మశాలీ శంఖారావం' విజయవంతం చేయాలని పద్మశాలీ సంఘం మండల అధ్యక్షులు బ్రమ్మదండి లింగం బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమంలో మండలం నుంచి అధిక సంఖ్యలో పద్మశాలీ కులస్తులు పాల్గొనాలని కోరారు.

ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేస్తా

- ఎమ్మెల్యే అశన్న గారి జీవన్ రెడ్డి

నవతెలంగాణ-మాక్లూర్



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి

ఇప్పటి వరకు అనేక రకాలుగా ప్రతి గ్రామానికి ఎన్నో రకాలుగా అభివృద్ధి కార్యక్రమాలు చేశామని, మళ్ళీ ఆశీర్వదిస్తూ మరింత అభివృద్ధి చేస్తానని ఆర్మూర్ నియోజక వర్గ ఎమ్మెల్యే, బి అర్ ఎస్ జిల్లా అధ్యక్షులు, పియుసి చైర్మన్ ఆశన్న గారి జీవన్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని గుంజీలి గ్రామంలో ప్రజా ఆశీర్వాద యాత్రను నిర్వహించారు. ఈ సందర్భంగా రారామాలయ నిర్మాణానికి రూ. 35 లక్షలు, మల్టీ పర్ పస్ ఫంక్షన్ హల్ నిర్మాణానికి శిలాఫలకం ప్రారంభించి భూమి పూజ చేశారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శేకర్, మండల ఎంపిపి మస్త ప్రభాకర్, ఎంపిటిసి సుజాత నవీన్, సొసైటీ చైర్పర్సన్ గోపి లక్ష్మి, జీవనన్న యువసేన అధ్యక్షులు గోపు రంజిత్, వివిధ గ్రామాల సర్పంచ్ లు అశోక్ కుమార్, లింగం, సుబ్బారావు, నాయకులు శ్యామ్ రావు, కరీం, ఎంపీడీఓ క్రాంతి, తహశీల్దార్ షబ్బీర్, అర్ ఐ శిపి, సిఐ సతీష్, ఎస్సై సుదీర్ రావు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

స్కూళ్లల్లో రక్షాబంధన్



నవతెలంగాణ-జుక్కల్
పలు స్కూళ్లల్లో రక్షాబంధన్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. జుక్కల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల ఆధ్వర్యంలో సామూహిక రక్షాబంధన్ నిర్వహించినట్టు హెచ్ఎం బస్వంత్ పటేల్ తెలిపారు. జుక్కల్ ఉప సర్పంచ్ బానుగౌడ్ ముఖ్యఅథితిగా పాల్గొని మాట్లాడుతూ రక్షాభంధన్ అంటే రక్షా అంటే రక్షించడం, బంధన్ సూత్రం అని అర్థం. అందుకే ప్రతి ఒక్క సోదరిమణి సోదరులకు రాఖీ కడుతారని అన్నారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయ బృందం, యువకులు కృష్ణ, మ్నెగులాజీ, బాలాజీ, సతీష్, మ్నేహన్, కాశీం, తుకారాం, సాల్మన్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

అన్నాబాహుసాటే జయంతి వేడుకలు

నవతెలంగాణ-జుక్కల్
మండలంలోని బిజ్జల్‌వాడి గ్రామంలో స్థానిక సర్పంచ్ గౌళే యాదవ్ ఆధ్వర్యంలో మహనీయుడు అన్నాబాహుసాటే 103వ జయంతి వేడుకలను బుధువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నబాహు సాటే, డా" బీఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల సమర్పించి పూజలు చేసి జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం జెండావిష్కరణ చేశారు. గ్రామంలో దళితవాడలో ర్యాలీ నిర్వహించారు. అన్నదానం చేశారు. అనంతరం సర్పంచ్ అన్నాబాహు సాటే జీవిత చరిత్ర, లక్ష్యం, సమాజిక సేవల గురించి వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ జీ. యాదవ్ , గ్రామపెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

ఈఏడాది తరగతులు సాగేనా..?

- డిగ్రీ కాలేజీ ప్రారంభించి పత్తా లేని అధికారులు
- ఉన్నతాధికారులు ఆదేశాలిస్తేనే తరగతులు కొనసాగే ఆస్కారం

నవతెలంగాణ-మద్నూర్
మద్నూర్ మండల కేంద్రంలో డిగ్రీ కాలేజీ ఏర్పాటు కోసం ఇక్కడి వారు ఏండ్లుగా ఎదురుచూశారు. వారి కలలను సాకారం చేస్తూ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే కృషితో డిగ్రీ కాలేజీ మంజూరు కాగా.. ఇటీవల అట్టహాసంగా ప్రారంభించారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. ఈసారి తరగతులు కొనసాగేనా అని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. డిగ్రీ కాలేజీలో అడ్మిషన్‌ల కోసం అధికారులు ఎలాంటి చర్యలూ చేపట్టడం లేదని, దీంతో ఈసారి తరగతులు జరగడం అనుమానంగా మారింది.



మద్నూర్‌లో జూనియర్ కాలేజీ వద్ద ఏర్పాటు చేసిన బోర్డు

మద్నూర్ మండల కేంద్రానికి డిగ్రీ కాలేజీ మంజూరు అయిన విషయం విధితమే. పూర్తిస్థాయిలో తరగతులు నిర్మించే వరకూ జూనియర్ కాలేజీలో ఆవరణలో తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. డిగ్రీ కళాశాల ప్రారంభించారు కానీ డిగ్రీ కళాశాలకు దిక్కు ఎవరు అనే చర్చ ప్రజల్లో విస్తృతంగా కొనసాగుతోంది. ప్రారంభించిన తర్వాత.. డిగ్రీ కాలేజీలో అధికారులే కనిపించడం లేదు. ఇటీవల 'నవతెలంగాణ' డిగ్రీ కళాశాల అధికారులను కలిసేందుకు సందర్శించగా డిగ్రీ కళాశాలకు కేటాయించిన కార్యాలయంలో ఏ ఒక్కరు కనిపించకపోవడం గమనార్హం. ఈ విషయమై ఇన్చార్జి ప్రిన్సిపాల్ కు ఫోను ద్వారా వివరాలు అడిగి తెలుసుకోగా ఇప్పటివరకు ఆన్‌లైన్ ద్వారా 17 మంది దరఖాస్తులు చేసుకున్నట్లు తెలిపారు. చదువుల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి తరగతులు ఎప్పుడు కొనసాగుతాయని ఇన్చార్జి ప్రిన్సిపాల్ కు అడిగి తెలుసుకోగా ఈనెల 28 నుండి సెప్టెంబర్ 5వ తేదీ వరకు చివరి దశగా రాష్ట్ర ప్రభుత్వం అడ్మిషన్ల కొరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం ఇచ్చినట్టు తెలిపారు. సెప్టెంబర్ 5 తర్వాత ఎన్ని దరఖాస్తులు వచ్చాయో తెలపనున్నారు. సెప్టెంబర్ 5వ తేదీ తర్వాత పూర్తి వివరాలు ప్రకటిస్తామని తరగతులు కొనసాగడానికి రాష్ట్ర ఉన్నత అధికారుల ఆదేశాలు వచ్చేవరకు తామేమి చెప్పలేమని ఇన్చార్జి ప్రిన్సిపాల్ వివరణ ఇవ్వడం గమనార్హం. ఇవ్వడం దీనిని బట్టి చూస్తే మద్నూర్ మండల కేంద్రంలో ఈ ఏడాది డిగ్రీ కాలేజీ ప్రారంభమైన తరగతులు కొనసాగే అవకాశం లేనట్టే అని విద్యార్థి సంఘాల నాయకులు మండిపడుతుఆన్నరు. రాష్ట్ర ప్రభుత్వం డిగ్రీ కళాశాల మంజూరు చేసినదానికి తగ్గట్టుగా అందుకు అనుగుణంగా ప్రత్యేకంగా అధికారులను నియమించి ఈ ఏడాది కొంతమంది విద్యార్థులతోనైనా తరగతులు ప్రారంభించాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాల నాయకులు కోరుతున్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం


నినాదాలు చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-సదాశివనగర్
సదాశివనగర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ టీపీసీసీ నాయకులు చేవెళ్లలో జరిగిన భారీ బహిరంగ సభలో ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ విడుదల చేయడానికి సంతోషం వ్యక్తం చేస్తూ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి స్వీట్లు పంచి పెట్టినట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ విభాగం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు మద్దెల బాగయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ చూసి బీఆర్ఎస్, బీజెపిలో గుండెల్లో వణుకు పుడుతుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సబ్బండ వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ద్వారా మాత్రమే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సదాశినగర్ మండల ప్రెసిడెంట్ సంతోష్ పాటిల్, మండల జనరల్ సెక్రెటరీ జైపాల్ రెడ్డి, మండల యూత్ ప్రెసిడెంట్ కోతిలింగారెడ్డి, ఎస్టీ సెల్ మండల ప్రెసిడెంట్ రవి నాయక్, మైనార్టీ సెల్ మండల ప్రెసిడెంట్ గౌస్, మండల ఉపాధ్యక్షులు అశోక్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నేడు సాహిత్య రత్న అన్న బహు సాటే విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-మద్నూర్
డోంగ్లి మండలంలోని లింబూర్ గ్రామంలో నేడు(గురువారం) అన్న బాహు సాటే విగ్రహావిష్కరణతో పాటు జయంతి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే హనుమంత్ షిండే, క్రిస్టియన్ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ రాజేశ్వర్, ఉమ్మడి జిల్లా డిసిసిబి డైరెక్టర్ రామ్ పటేల్, మాజీ ఎమ్మెల్యే గంగారం, మాజీ ఎమ్మెల్యే అరుణతారా రానున్నట్టు తెలిపారు. మద్నూర్ ఉమ్మడి మండలంలోని మండల ఎంపీపీ మండల జెడ్పిటిసి మార్కెట్ కమిటీ చైర్మన్ సొసైటీ చైర్మన్ ఎంపిటిసిలు సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, టీఎస్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు నియోజకవర్గ అధ్యక్షులు మండల అధ్యక్షులు హాజరవుతున్నట్లు జయంతి ఉత్సవ కమిటీ ఈ కార్యక్రమానికి ప్రజా ప్రతినిధులతో పాటు పత్రిక మీడియా మిత్రులు కూడా తప్పకుండా రావలసిందిగా లింబూర్ గ్రామ ప్రజలు కోరారు.

ఎంపీటీసీ నిధులతో బోరు మోటర్ బిగింపు


బోరు మోటార్‌ను ప్రారంభిస్తున్న సర్పంచ్

నవతెలంగాణ-భిక్కనూర్
మండల కేంద్రంలో కురుమ సంఘం స్థలం వద్ద ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గంప గోవర్ధన్ సహకారంతో బోరు మోటర్ బిగించినట్టు సర్పంచ్ వేణు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంపీటీసీ బండి చంద్రకళ రాములు ఎంపీటీసీ నిధుల ద్వారా బోరు మోటర్ బిగించడం జరిగిందని, గ్రామాలు, సంఘాల అభివృద్ధికి సహకరిస్తున్న ప్రభుత్వ విప్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, ఎంపీటీసీ సువర్ణ ప్రభాకర్, కురుమ సంఘం అధ్యక్షులు యాదయ్య, బీరయ్య, వార్డు సభ్యులు, సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

వంటగ్యాస్ ధర తగ్గించడం పట్ల హర్షం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
వంట గ్యాస్ ధరను సిలెండర్‌కు రూ.200 తగ్గిస్తూ కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని బీజేపీ కార్యాలయంలో బుధవారం మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. వంటగ్యాస్ ధరలు 200 ఉజ్వల యోజన పథకం ద్వారా లబ్ధి చెందిన వారికి 400 రూపాయలు తగ్గింపుపై హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ నాయకురాలు విజయ, రేణుక, గంగమని, మాధవి నర్సమ్మ, బిజెవైఎం మండల అధ్యక్షులు నరేష్ పికె, పట్టణ అధ్యక్షుడు శంకర్, ఉపాధ్యక్షులు ప్రశాంత్, ఒబిసి మండల అధ్యక్షులు సాయిలు, ఓబిసి నాయకులు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాఖీ ఫర్ సోల్జర్స్‌లో పాల్గొన్న విద్యార్థి

నవతెలంగాణ-సదాశివనగర్
హైదరాబాద్‌లోని రాజ్ భవన్‌లో నిర్వహించిన రాఖీ ఫర్ సోల్జర్స్ కార్యక్రమంలో మర్కల్‌లోని గురుకుల డిగ్రీ కాలేజీ విద్యార్థిని పాల్గొన్నారు. గవర్నర్ తమిళిసై ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో గురుకుల మహిళా డిగ్రీ కాలేజీకి చెందిన ఎంఎస్‌డీఎస్ ఫైనల్ ఇయర్ విద్యార్థిని రుచిత పాల్గొని సోల్జర్స్‌కు రాఖీ కట్టినట్టు తెలిపారు. తమకెంతో సంతోషాన్ని ఇచ్చిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వి. రాధిక అన్నారు. ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సి. అనిత మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థినికి ఈ అవకాశం ఇచ్చినందుకు రెడ్ క్రాస్ సొసైటీ వారికి ధన్యవాదాలు తెలిపారు.

ప్రమాదవశాత్తు కుంటలో పడి యువకుడు మృతి

నవతెలంగాణ-పిట్లం
ప్రమాదవశాత్తు కుంటలో పడి యువకుడు మృతి చెందిన ఘటన కారేగావ్ శివారులో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కారేగావ్ గ్రామానికి చెందిన రఘుపతి దత్తు రాంరెడ్డి (42) మంగళవారం సాయంత్రం సుమారు ఆరు గంటలకు గ్రామ శివారు లోని కింది కుంట లో దిగిన తన గేదెలను కుంట నుండి బయట ఒడ్డుకు పంపే క్రమంలో ప్రమాదవశాత్తు కుంటలో పడి నీటమునిగి మృతిచెందాడు. భార్య విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ లింబాద్రి తెలిపారు.


మృతిచెందిన యువకుడు

సర్వసభ్య సమావేశం వాయిదా

నవతెలంగాణ-రామారెడ్డి
రక్షాబంధన్ దృష్ట్యా మండల కేంద్రంలో బుధవారం నిర్వహించాల్సిన సర్వసభ్య సమావేశం వాయిదా వేసినట్టు ఎంపీడీవో విజయ్‌కుమార్ తెలిపారు. పండుగ నేపథ్యంలో సభ్యుల కోరిక మేరకు వాయిదా వేశామని, తిరిగి సెప్టెంబర్ 5వ తేదీనా (మంగళవారం) నిర్వహించనున్నట్లు తెలిపారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

నవతెలంగాణ- నసురుల్లాబాద్
పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యమని రక్తహీనతను అధిగమించేందుకు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్ వైజర్ వాణి సూచించారు. బుధవారం నసురుల్లాబాద్ మండల పరిధిలోని స్థానిక అంగన్ వాడి కేంద్రంలో వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న అంగన్‌వాడి టీచర్‌లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ వాణి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్య లక్ష్మి అమలవుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. చంటి పిల్లలకు పౌష్టికాహారం అందించాలని చెప్పారు. ఇంటింటికి వెళ్లి చంటి పిల్లల బాలింతల సర్వే నిర్వహించాలన్నారు. ప్రతి అంగన్వాడి కేంద్రాల్లో విద్యార్థుల హాజరు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల అంగన్వాడీ టీచర్స్ తదితరులు పాల్గొన్నారు


మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వాణి

ఐకమత్యంగా పోరాడి డిమాండ్లు సాధించుకుందాం

- మున్నూరు కాపు ప్లీనరీ సన్నాహక సమావేశం

నవతెలంగాణ-బిచ్కుంద
మున్నూరు కాపుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందని మున్నూరు కాపుల డిమాండ్ల పరిష్కారం కోసం ఐకమత్యంగా పోరాడి డిమాండ్లు పరిష్కరించుకుందామని మున్నూరు కాపు నాయకులు అన్నారు. బిచ్కుంద మండలం కేంద్రంలోని మున్నూరు కాపు కళ్యాణ మండపంలో జుక్కల్ నియోజకవర్గ మున్నూరు కాపు కన్వీనర్ మొగులయ్య ఆధ్వర్యంలో ఏడు మండలాల మున్నూరు కాపు అధ్యక్షులు, కార్యదర్శులు, కులబాంధవులతో నియోజకవర్గం స్థాయి మున్నూరు కాపు ప్లీనరీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ప్లీనరీ ఈ నెల చివరి వారంలో నిర్వహించాలని ప్లీనరీలో మాట్లాడవలసిన విషయాలను సంఘం అభివృద్ధికి చేపట్టాల్సిన పనులను తదితర అంశాలను చర్చించారు. జుక్కల్ నియోజకవర్గంలోని నిర్ణయించడానికి ఏకగ్రీవంగా తీర్మానించగా ఈ సమావేశంలో బిచ్కుంద, పెద్ద కొడప్ గల్, జుక్కల్, మద్నూర్, పిట్లం, నిజాంసాగర్ మండలాల అధ్యక్షులు గడ్డంఅరవింద్, అస్పత్వార్ వినోద్, నరహరి, గంగారం, సాయిలు, హనుమాన్లు, జగన్, డాక్టర్ విజయ్, మున్నూరునాగనాథ్, మున్నూరు శంకర్, శ్రీహరిబాలాజీ, బొల్లిగంగాధర్, తోట లక్ష్మినారాయణ, హాజీ బాల్రాజ్ ఆయా మండలాల మున్నూరు కాపు కుల బాంధవులు పాల్గొన్నారు.


సమావేశమైన కుల సంఘం నాయకులు

ఓటర్ జాబితాను పక్కాగా రూపొందించాలి

- అదనపు కలెక్టర్ మాను చౌదరి

నవతెలంగాణ-పిట్లం/మద్నూర్
ఓటర్ జాబితాను పక్కగా రూపొందించాలని జిల్లా అదనపు కలెక్టర్ మను చౌదరి సూచించారు. బుధవారము మండల పరిషత్ కార్యాలయంలో బి ఎల్ ఓ లకు ఓటర్ జాబితా పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికలకు గాను 18 సంవత్సరాలు నిండిన యువతి యువకుల దరఖాస్తులను పరిశీలించి పక్క సమాచారంతో బాధ్యతయుతంగా జాబితాలో పొందుపరచాలని ఆదేశించారు. జాబితాలో తప్పొప్పులను సవరించాలని, అర్హులైన వారందరినీ ఓటర్లుగా గుర్తించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ రామ్మోహన్ రావు , ఎంపీడీవో వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


మద్నూర్‌లో..


పెద్దకొడప్‌గల్‌లో

మద్నూర్ : అదనపు కలెక్టర్ మను చౌదరి జుక్కల్ నియోజక వర్గం తహశీల్దార్‌లతో ప్రత్యేకంగా సమావేశాన్ని నిర్వహించారు. ఎన్నికల పై ప్రత్యేకంగా సమీక్షించి ఓటరు నమోదు పరిశీలించారు. నియోజకవర్గం పరిధిలోని మద్నూర్, బిచ్కుంద, జుక్కల్, పెద్దకొడప్‌గల్, పిట్లం, నిజాంసాగర్, మండలాల తహసీల్దార్‌లు పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల కోసం ప్రభుత్వపరంగా అన్ని ఏర్పాట్లలో అధికారులు నిమగ్నం అయ్యారు.

పెద్దకొడప్‌గల్: ఇంటింటి సర్వేలో ఓటర్ల నమోదు పక్కాగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ మను చౌదరి ఆదేశించారు. పెద్ద కొడపగల్ మండల కేంద్రంలోని రైతు వేదికలో బి ఎల్ ఓ లతో ఏర్పాటు చేసిన సమావేశానికి అదనపు కలెక్టర్ హాజరై మాట్లాడారు. ఓటర్ల జాబితాపై పోలింగ్ స్టేషన్ల వారీగా అదనపు కలెక్టర్ తో కలిసి బి ఎల్ వో ల తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇంటింటి సర్వేలో ఓటర్ల నమోదు పక్కాగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఇంటి నెంబర్ లేని ఇండ్లల్లో ఉన్న ఓటర్లు నమోదు కొరకు పక్క ఇంటి నెంబర్తో నమోదు చేయాలన్నారు. మృతుల ఓటర్ల తొలగింపులో మరణ ధ్రువీకరణ పత్రము ప్రాతిపదిక కాదని తెలియజేశారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో 800 ఓట్ల నుండి1000ఓట్ల వరకు నమోదై ఉంటారని వారిలో కనీసం 30మంది అయిన 18 సంవత్సరముల వారు ఓటరుగా నమోదై కనిపించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్వో దశరథ్,నిజాంసాగర్ డిప్యూటీ తాసిల్దార్ నవీన్, బిఎల్వోలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ-బిచ్కుంద
బిచ్కుంద మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో వైద్యులు తోటమమత, శ్రీప్రియ విద్యార్థినులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులు కండ్లకలక, జలుబు, దగ్గు, దురద తదితర వ్యాధులుతో ఏమైనా బాధపడుతున్నారా అనారోగ్యానికి గురైయ్యారా అని అడిగి తెలుసుకొని అవసరమున్న వారికి ఔషధాలు అందజేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్యురాలు తోటమమత విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు తీవ్ర జ్వరంతో కాని అనారోగ్యానికి గురైతే వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావాలని ఆసుపత్రి వైద్యులు మెరుగైన చికిత్సలు అందిస్తారని అన్నారు. పాఠశాలలోని 150 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రత్యేక అధికారిని రాగిణి, ఫార్మసిస్ట్ శిరీష, గంగమని, విద్యార్థినిలు సిబ్బంది ఉన్నారు.


విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులుల

తాగుడుకు బానిసై, అనారోగ్యంతో వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-రామారెడ్డి
అనారోగ్యంతో పాటు, తాగుడుకు బానిసై ఒకరు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని రెడ్డి పేటలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ఒగ్గు మల్లయ్య (64) గతంలో రోడ్డు ప్రమాదానికి గురికాగా.. అప్పటి నుంచి అనారోగ్యానికి గురవుతున్నాడు. దీంతో మద్యానికి బానిసై, జీవితంపై విరక్తి చెంది గ్రామ శివారులో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్టు భార్య ఒగ్గు మల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్టు ఎస్ఐ సుధాకర్ తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.


మృతిచెందిన ఒగ్గు మల్లయ్య

రాఖీ పౌర్ణమి వేడుకలు

నవతెలంగాణ-లింగంపేట్
లింగంపేట్ మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి ప్రాథమిక పాఠశాలలో బుధవారం రాఖీ పౌర్ణమి పండుగను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార బాల్ రెడ్డి మాట్లాడుతూ నేను నీకు రక్ష, నీవు నాకు రక్ష, మన మిరువురం దేశానికి, ధర్మానికి రక్ష అనుకుంటూ రాఖీలు కట్టుకున్నామన్నారు. ఏ బంధుత్వం ఉన్నా లేకపోయినా సోదరుడు, సోదరి అన్న భావన ఉన్న ప్రతి ఒక్కరూ రక్షాబంధనాన్ని కట్టి వారు ఒకరికి ఒకరు అండగా ఉన్నామని చెప్పవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మార బాల్ రెడ్డి, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, లావణ్య, సుమలత పాల్గొన్నారు.


రాఖీలు కదుతున్న విద్యార్థులు

మున్నూరు కాపు సంఘ భవనానికి భూమి పూజ

నవతెలంగాణ-ఎల్లారెడ్డి
ఎల్లారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు ఆవరణలో జై కిసాన్ మున్నూరు కాపు సంఘం కళ్యాణి బెస్ వారి మున్నూరు కాపు సంఘ భవన నిర్మాణానికి చైర్మన్ కుడుముల సత్యనారాయణ బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పోషెట్టి వెంకయ్య గారు ,ఉప అధ్యక్షులు తోట శ్రీనివాస్, కార్యదర్శి పటేల్ లక్ష్మణ్, కోశాధికారి మంద్రు అంజయ్య, కోటాల నర్సింలు, సభ్యులు నాయిని సైరాములు, ఆగమయ్య, చందర్, సాయులు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ప్రధాని చిత్రపటానికి పాలాభిషేకం

నవతెలంగాణ-మాచారెడ్డి
పాల్వంచ మండల కేంద్రంలో బిజెపి కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ ధర 200 రూపాయలు గ్యాస్ వినియోగదారులందరికీ 400 ధర తగ్గించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బుస సురేష్, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.



మనస్తాపంతో వివాహిత ఆత్మహత్య

నవతెలంగాణ-పిట్లం
భర్తతో గొడవ చోటుచేసు కోగా.. తీవ్ర మనస్థాపా నికి గురైన భార్య.. చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని చిన్నకొడప్‌గల్ గ్రామంలో మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. ఏఎస్ఐ లింబాద్రి కథనం మేరకు.. మండలంలోని చిన్న కొడప్ గల్ గ్రామానికి చెందిన కోగొండ అనిత (34) మంగళవారము రాత్రి 10 - 30 గంటల సమయంలో తాగి ఉన్న తన భర్త భాగయ్యతో గొడవ పడింది. తీవ్ర మనస్థాపం చెంది గ్రామ పొలిమేరలోని ఎల్లయ్య చెరువులో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. మృతురాలి తల్లి దర్మిన్నోల్ల సాయవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.


పంచనామ నిర్వహిస్తున్న పోలీసులు

బీజేపీ, బీఆర్ఎస్ ఒక్కటే

- టీపీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ యాదవ్

నవతెలంగాణ-ఏర్గట్ల
బీజేపీ,బీఆర్ఎస్ రెండు ఒకటేనని, అందుకు ఎమ్మెల్సీ కవిత మాట్లాడిన మాటలే నిదర్శనమని టీపీసీసీ అధికార ప్రతినిధి బాస వేణుగోపాల్ అన్నారు. మండలకేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సునీల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరి తప్పుచేశాడని కవిత అనడం సిగ్గుచేటని అన్నారు. బీఆర్ఎస్ పార్టీలో గాని మిత్రపక్షం బీజేపీలో గాని చేరితే బాగుండేదా?అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకు పెరుగుతున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకనే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయద్దని కవిత మాట్లాడారని అన్నారు. బాల్కొండలో బీఆర్ఎస్ ఓటమి ఖాయమని తెలిసిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 30 వేల ఎకరాల ప్రభుత్వ భూములను అప్పనంగా అమ్మేశారని, నాలుగు లక్షల కోట్ల అప్పుల తెలంగాణగా మార్చారని అన్నారు. అభివృద్ధి పేరిట ఆర్భాటం చేస్తున్నారని, కేవలం శిలాఫలకాలు మిగిలాయని, అభివృద్ధి శూన్యం అని అన్నారు. బీఆర్ఎస్ పాలనలో సర్పంచులకు, ఎంపిటీసీలకు. జడ్పీటీసీలకు విలువలేకుండా పోయిందని తెలిపారు. పేద ప్రజలకు ఉద్యోగాలు కావాలన్నా,సంక్షేమ పథకాలు అందాలన్నా రాష్ట్రంలో కాంగ్రెస్ రావాలని ఆయన అన్నారు. సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధులక్షులు సోమా దేవరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు శివన్నోళ్ళ శివకుమార్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆడేం గంగాప్రసాద్, ప్రధాన కార్యదర్శి రవి, నాయకులు గడ్డం జీవన్, మునీర్, శాంసన్, పన్నాల నర్సారెడ్డి, వన్నెల రాజేశ్వర్, ఏనడ్ల గంగారెడ్డి, అన్వేష్ యాదవ్, బద్దం రాజేశ్వర్ రెడ్డి,సంజీవ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
నిజామాబాద్-కామారెడ్డి
4
గురువారం 31 ఆగస్టు 2023

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి

మండలంలోని తొర్లికొండ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం సరఫర చేసిన దుస్తులను బుధవారం పంపిణీ చేసినట్టు ప్రధానోపాధ్యాయులు ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగం అశోక్ తెలిపారు. ఈ సందర్భంగా జంగం అశోక్ మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన రెండు జతల దుస్తులతో క్రమం తప్పకుండా పాఠశాలకు వచ్చి చక్కగా విద్యను అభ్యసించి ఉత్తములుగా కావాలని ఉద్బోధించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వరూప రాణి, సంజీవ్ కుమార్, గౌతమి పణి శ్రీ, తదితరులు పాల్గొన్నారు.

జవహర్ నవోదయకు మనస్విని ఎంపిక



నవతెలంగాణ-నవీపేట్

జవహర్ నవోదయలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థిని మనస్విని 9 వ తరగతిలో ఎంపిక అయిందని తను ట్యుటోరియల్ డైరెక్టర్ సంతోష్ కుమార్ బుధవారం తెలిపారు. తను ట్యుటోరియల్ లో 9వ తరగతిలో ఇద్దరు విద్యార్థులకు గాను మొదటి కౌన్సిలింగ్‌లో సహస్ర సీటు సంపాదించగా, రెండో కౌన్సిలింగ్ లో మనస్విని సీటు సంపాదించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. 100శాతం ఫలితాలు సాధించడం పట్ల పలువురు డైరెక్టర్ సంతోష్ కుమార్ ను ప్రశంసించారు.

టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యుడికి కన్నీటి వీడ్కోలు

- స్వయంగా పాడెమోసిన మంత్రి వేముల
- పార్థివ దేహంపై గులాబీ కండువా కప్పి నివాళులు



పాడె మోస్తున్న మంత్రి

నవతెలంగాణ-భీంగల్

టీఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక సభ్యులు, భీంగల్ మాజీ జెడ్పీటిసి, మాజీ ఎంపిపి, సీనియర్ రాష్ట్ర నాయకులు కొండ ప్రకాష్ గౌడ్ అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందారు. బుధవారం భీంగల్ లో జరిగిన ఆయన అంత్యక్రియల్లో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. స్వయంగా పాడే మోసిన మంత్రి వేముల ప్రకాష్ గౌడ్ పార్థివ దేహం పై గులాబీ కండువా కప్పి పూలతో నివాళి అర్పించారు. నిఖార్సైన ఉద్యమ కారున్ని కోల్పోవడం తనకు వ్యక్తి గతంగా ఎంతో బాధను కలిగిస్తోందని మంత్రి కన్నీటి పర్యంతమయ్యారు. ఉద్యమ సమయం నుంచి ఆయనతో ఉన్న జ్ఞాపకాలను ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. కుటుంబ సభ్యులకు మంత్రి తన ప్రగాఢ సానుభూతి తెలిపి మనోధైర్యం చెప్పారు. అంతిమయాత్రకు బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

అనారోగ్యంతో మాజీ జెడ్పీటిసి కొండ ప్రకాష్ గౌడ్ మృతి

భీంగల్ మాజీ జెడ్పీటిసి కొండ ప్రకాష్ గౌడ్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. భీంగల్ ఎంపీపీ, జెడ్ పి టి సి గా, టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకునిగా పదవులను చేపట్టిన కొండ ప్రకాష్ గౌడ్ తెలంగాణ మలిదశ ఉద్యమంలో రైతు నాయకుడు వేముల సురేందర్ రెడ్డి, ప్రస్తుత మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డితో కలిసి చురుకైన పాత్ర పోషించారు ఈయన గత కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందగ బుధవారం ఉఅంత్యక్రియలు చేశారు. అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న కొండ ప్రకాష్ గౌడ్ మరణించిన విషయం తెలుసుకున్న మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆయన అంత్యక్రియలో పాల్గొన్నారు. తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పట్టుగా నిలిచి టిఆర్ఎస్ పార్టీ పటిష్టనికి కృషిచేసిన ఆయన దూరం అవడం విచారకరమని మంత్రి అన్నారు.కాంగ్రెస్ నాయకుడు ముత్యాల సునీల్ రెడ్డి ప్రకాష్ గౌడ్ పార్థీవదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

సెంట్రల్ లైటింగ్ పనులు ప్రారంభం

- నందిపేట్‌కు నూతన సొబగులు



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నంది పేట్

నందిపేట మండల ప్రజల దశాబ్ది కల ఎమ్మెల్యే జీవన్ రెడ్డి చొరవతో నెరవేరింది. గ్రామస్తులకు ఇచ్చిన మాటకు కట్టుబడి సీఎం కేసీఆర్ కృషితో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మెయిన్ రోడ్డు, డ్రైనేజీ సెంటర్, సెంట్రల్ లైటింగ్, డబుల్ రోడ్డు పనులను బుధవారం ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్న గారి జీవన్ రెడ్డి వివేకానంద విగ్రహం వద్ద కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. రూ. 12 కోట్ల వ్యయంతో చేపడుతున్న ఈ రోడ్డు , సెంట్రల్ లైటింగ్, ఇరువైపులా డ్రైనేజీ రోడ్డు పనులు, పట్టణంలో ప్రధాన కోడళ్ళ వద్ద ఐమాక్స్ లైట్లు, సిసి రోడ్లు, డ్రైనేజీ పనులు చేయనున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీవన్ రెడ్డి మాట్లాడుతూ... నందిపేట ప్రజల చిరకాల స్వప్నమైన మెయిన్ రోడ్డు పనులను ప్రారంభిస్తున్నందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ శ్రేణులు, అధికారులు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

టీయూలో ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేయాలి : పీడీఎస్‌యూ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని పీడీఎస్‌యూ యూనివర్సిటీ నాయకులు శివ సాయి, రవీందర్, ఆకాష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ఎదుట పీడీఎస్‌యూ యూనివర్సిటీ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కాలేజీ ఏర్పాటు చేయాలని కోరుతూ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ లేదని, ప్రైవేట్ ఇంజనీరింగ్ కాలేజీల్లో లక్షల్లో ఫీజులు కట్టలేక ఉమ్మడి నిజామాబాద్, ఆదిలాబాద్ జిల్లాల విద్యార్థులు ఇంజనీరింగ్ విద్యకోసం హైదరాబాద్ ఇతర పట్టణ ప్రాంతాలకు వెళ్లి చదువుకుంటున్నారని అన్నారు. గతంలో ఇంజనీరింగ్ కాలేజీ నిజామాబాద్‌లో పెడతామని పాలకులు హామీ ఇచ్చారని తెలిపారు. యూనివర్సిటీ 500 ఎకరాల విస్తీర్ణంలో ఉందని,పేద విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కోర్సులు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో టీయూ నాయకులు అక్షయ్, రామకృష్ణ, హన్మాండ్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

కేసిఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి

- మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి
- బీఆర్ఎస్‌లో చేరిన వడ్డెర సంఘం సభ్యులు



బీఆర్ఎస్‌లో చేరిన సంఘం సభ్యులు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

కేసీఆర్ జనరంజక పాలన, సంక్షేమ కార్యక్రమాలు, బాల్కొండ నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై కమ్మర్ పల్లి మండల కేంద్రానికి చెందిన వడ్డెర సంఘం సభ్యులు బుధవారం రాష్ట్ర రోడ్లు భవనాలు శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో భారత రాష్ట్ర సమితి పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి మంత్రి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ... కేసీఆర్ సర్కార్ సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని బీఆర్ఎస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ అసత్యాలు నమ్మొద్దని.. మోసపోతే గోసపడతా మని అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రేగుంట దేవేందర్, ఎంపీటీసీ సభ్యులు మైలారం సుధాకర్, బాల్కొండ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యులు హైమద్ హుస్సేన్, రైతు విభాగం మండల అధ్యక్షుడు బద్దం రాజశేఖర్, మండల ఉపాధ్యక్షుడు మల్యాల సుభాష్ గౌడ్, నాయకులు పాల్గొన్నారు.

అన్నాచెల్లెలి అనుబంధానికి ప్రతీక రక్షాబంధన్

- నేడు రక్షాబంధన్

నవతెలంగాణ-బోధన్/ఆర్మూర్

అన్నా - చెల్లి, అక్క- తమ్ముడు అనుబంధానికి ప్రతీకగా నిలిచే పండగ రక్షాబంధన్. కుటుంబ బంధాలను తెలిపే గొప్ప పండగ రక్షాబంధన్. ఈ పండుగకు మరో పేరు రాఖీ పౌర్ణమి. కొన్ని ప్రాంతాల్లో శ్రావణ పౌర్ణమిగా, జంధ్యాల పౌర్ణమిగా పిలుస్తారు. అన్న చెల్లెల ఆత్మీయ సోదర బంధానికి ప్రతీక ఈ పండగ. అన్నకు గాని, తమ్ముడికి గాని ప్రేమ సూచకంగా కట్టే రాఖీ అని పిలిచే ఒక పట్టి.. దీనినే రాఖీ పండుగగా భావిస్తారు. రాఖీ అనగా రక్షణ బంధం. కులమతాలకతీతంగా ఈ పండగను జరుపుకుంటారు. అక్కకు చెల్లికి నిరంతరం రక్షణగా ఉంటానని సోదరుడు ఇచ్చే కానుక రక్షాబంధన్ అంటారని పెద్దలు పేర్కొంటున్నారు.

జోరుగా రాఖీల విక్రయాలు....

రక్షాబంధన్, రాఖీపూర్ణిమ పండగ సందర్భంగా మార్కెట్లో రాఖీలు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. రకరకాల రాఖీలకు మెరుపులు అద్ది అందంగా ముస్తాబు చేసి విక్రయిస్తున్నారు. తమ సోదరికి అందమైన రాఖీ కట్టాలని సంతోషంతో మహిళలు రాఖీలను కొనుగోలు చేస్తున్నారు. సాంప్రదాయంలో భాగంగా జంగముల



రాఖీలు కొంటున్న మహిళలు

దారాలతో చేసిన రాఖీలను కడుతూ తమ సోదర భావాన్ని వ్యక్తం చేస్తారు. మహిళలు మాత్రం ఎంత పెద్ద రాఖీని కడితే తమ సోదరినిపై అంత ప్రేమ ఉన్నట్టు భావిస్తారు. దాంతో మార్కెట్లో ఐదు రూపాయల రాఖీల నుండి 500 రూపాయల విలువ చేసే రాఖీలు లభ్యమవుతున్నాయి. కొంతమంది వెండి రాఖీలు అంటూ విక్రయిస్తున్నారు. అన్న చెల్లెలు బంధానికి డబ్బులతో వెలగట్టకుండా అందమైన రాఖీలను కట్టి వారి అనుబంధాన్ని చాటుతున్నారు. దాంతో ఈ పండగ ప్రత్యేకంగా నిలిచింది. క్షణికావేశంలో నేరాలు చేసి జైళ్లలో మగుతున్న ఖైదీలకు రక్షాబంధన్ సంధర్భంగ బ్రహ్మకుమారీలు, పలు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు రాఖీలను కట్టి వారి పరివర్తనలో మార్పులు రావడానికి కృషి చేస్తున్నారు. కుటుంబాలకు దూరంగా ఉన్నవారు ఈ పండగ ప్రత్యేకతలు తెలుసుకొని మారుతున్న వారు ఎందరో ఉన్నారు.

మనుషుల మధ్య దూరం పెరిగిన..అనుబంధాల మధ్య దగ్గరే.....

పూర్వం రాఖీలను బ్రహ్మరాశి తాడుతో పేనిన నులిపోగు రాఖీలను కట్టుకొనే వారు..

నేడు మారుతున్న కాలానికి అనుగుణంగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పిల్లలను పెద్దలను ఆకర్షించేలా రాఖీలు తయారు చేస్తున్నారు. హనుమాన్, ఏనుగు బొమ్మలు, పులి బొమ్మలు, కార్టూన్ బొమ్మలు ఇలా పలు రకాలుగా తయారు చేస్తున్నారు. నేటి హైటెక్ యుగంలో మనుషుల మధ్య దూరం పెరిగిన అనుబంధాల మధ్య దూరం పెరగలేదని చెప్పవచ్చు. ఎందుకంటే రాఖీలను ఆన్లైన్లో పంపించే విసులుబాటు అందుబాటులోకి రావడంతో మారుమూల గ్రామాల్లోకి వెళ్ళని వారు సైతం ఆన్లైన్లో తమ సోదరులకు రాఖీలు పంపుతున్నారు.



ఇంటెల్లిపాది సంతోషంగా జరుపుకునే పండగ

రక్షాబంధన్ పండుగను ఇంటిల్లిపాది ఎంతో సంతోషంగా జరుపుకుంటాం. అనురాగం, ఆత్మీయత మమతాను రాగాలను దగ్గర చేసేది ఈ రక్షాబంధన్ పండుగ.

-గంగలక్ష్మి ,మామిడిపల్లి.



ప్రేమకు ప్రతిరూపం..

అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్ల చిన్న పెద్ద తేడా లేకుండా రాఖీ పండుగను జరుపుకుంటారు. ఇలాగే ప్రేమానురాగాలతో అన్ని పండుగలను జరుపుకోవాలి. సోదరి ప్రేమకు ప్రతిరూపం ఈ రాఖీ పండుగ.

పైడి సుచరిత రెడ్డి.

ఆర్ ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ ,అంకాపూర్

మర్రి జనార్దన్‌రెడ్డిపై కేసు నమోదు చేయాలి

- కాంగ్రెస్ యువజన విభాగం

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

కాంగ్రెస్ పార్టీ నాయకులను, కార్యకర్తలను కాల్చిపడేస్తా అని వ్యాఖ్యలు చేసిన నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డిపై కేసు నమోదు చేయాలని నిజామాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్టు మండల యూత్ కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ప్రజా ప్రతినిధిగా ఉండి ప్రతిపక్ష పార్టీ నాయకులను కాల్చిపారేస్తా అని అనడం తీవ్రమైన చర్య గా పరిగణిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే స్థాయి వ్యక్తి దిగజారి వీధి రౌడీల మాట్లాడడం బీఆర్ఎస్ పార్టీ నియంతృత్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాబోతుందని గ్రహించిన బీఆర్ఎస్ నాయకులు మానసిక ఒత్తిడికి లోనై కాంగ్రెస్ పార్టీ నాయకులపై బెదిరింపు చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. ఇంకోసారి ఏ పార్టీ నాయకుడైన ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. తక్షణమే ఉపసంహరించుకొని క్షమాపణ చెప్పాలని అన్నారు. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆయన వ్యాఖ్యలను సుమోటో గా స్వీకరించి ఎమ్మెల్యేగా అనర్హుడిగా ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఉమ్మాజి నరేష్ , మండల యువజన విభాగం అధ్యక్షులు సొప్పరి వినోద్, అన్నారం నరేష్, శేఖర్, గంగారం, ప్రసన్న యువజన నాయకులు పాల్గొన్నారు.



ఫిర్యాదు చేస్తున్న యువజన కాంగ్రెస్ నాయకులు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

మండలకేంద్రానికి చెందిన ముస్కు సాయమ్మకు రూ.20500 రూపాయలు, జై డి భూమన్నకు రూ. 10వేల చెక్కులను గ్రామ ప్రజాప్రతినిధులు బుధవారం అందజేశారు. గ్రామపంచాయతీలో చెక్కులు పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ జక్కం చంద్రకళ బాలకిషన్, ఎంపిటిసి గడ్డం గంగారెడ్డి, సొసైటీ చైర్మన్ ఆర్మూర్ గంగారెడ్డి, మండల కో ఆప్షన్ బుల్లెట్ అక్బర్ ఖాన్ పాల్గొన్నారు.

నవీపేట్ సంతలో కాంక్రీట్ పౌడర్‌తో మరమ్మతులు



సంతలో వేస్తున్న కాంక్రీట్ పౌడర్

నవతెలంగాణ- నవీపేట్

తెలంగాణలో ప్రఖ్యాతిగాంచిన మేకల, వారాంతపు సంతలు జరిగే మండల కేంద్రంలోని సంత ప్రాంగణంలో సర్పంచ్ ఏటీఎస్ శ్రీనివాస్ కంకర పౌడర్‌తో మరమ్మత్తులను బుధవారం చేపట్టారు. వర్ష కాలంలో సంత ప్రాంగణం పూర్తిగా బురదమయం కావడంతో క్రయవిక్రయదారులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటుండడంతో ప్రాణహిత చేవెళ్ల కాంక్రీట్ పౌడర్‌ను తెప్పించి మరమ్మతులు చేపడుతున్నారు. సంత ప్రాంగణం సిమెంట్ కాంక్రీట్ చేయాలని భావించిన మేకలకు ఇబ్బందులు తలెత్తుతాయని వ్యాపారస్తులు సూచించడంతోనే కాంక్రీట్ పౌడర్‌తో మరమ్మతులు చేపడుతున్నట్లు సర్పంచ్ శ్రీనివాస్ తెలిపారు.

డ్యూయల్ డెస్క్ బెంచీలు వితరణ



డెస్క్ బెంచీలపై విద్యార్థులు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు బుధవారం వసంత టూల్ క్రాఫ్ట్ అధినేత ఏనుగు దయానంద్ రెడ్డి 45 డ్యూయల్ డెస్క్ బెంచీలు వితరణ చేశారనీ కళాశాల ప్రిన్సిపాల్ శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఉజ్వల, ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు సంతోషం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

మౌలిక సదుపాయాలకు పెద్దపీట

- అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం లో
- ఎమ్మెల్యే గణేష్ బిగాల

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతుందని, మౌలిక సదుపాయాలకు పెద్ద పీట వేస్తూ ప్రతి డివిజన్‌లో రోడ్లు మురుగు కాలువలు నిర్మించామ నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త అన్నారు. నగర పలు అభివృద్ధి పనులను బుధవారం ఆయన ప్రారంభించారు. 36వ డివిజన్ బ్రిలియంట్ స్కూల్ దగ్గర కోటిరూపాయలతో, 37వ డివిజన్ అంబేద్కర్ కాలనీలో కోటి రూపాయలతో నిర్మిస్తున్న రోడ్లు, డ్రైనేజి పనులను ప్రారంభించారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్ ,మాజీ మేయర్ ఆకుల సుజాత, 36వ కార్పొరేటర్ మాస్టర్ శంకర్ మాజీ కార్పొరేటర్ ధాత్రిక రేవతి పరమేశ్వర్, బి.ఆర్.ఎస్ నాయకులు ఆర్ ఎల్ నర్సింహ, కొవూరి జగన్,బొబ్బిలి మురళి,అనిల్ యాదవ్, 37వ డివిజన్ కార్పొరేటర్ కంపల్లి ఉమ రాణి ముత్యాలు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బిగాల

కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నగరానికి చెందిన లబ్దిదారులకు కల్యాణ లక్ష్మీ చెక్కులను న్యూ అంబేద్కర్ భవన్ లో బుధవారం నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేష్‌గుప్త 190 చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ కల్యాణలక్ష్మీ చెక్కును మంజూరు చేస్తే సొంత ఖర్చుతో వధూవరులకి నూతన వస్త్రాలు కానుకగా ఇస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ దండు నీతు కిరణ్, మాజీ మేయర్ ఆకుల సుజాత, బీఆర్.ఎస్ నాయకులు ఖైఖాన్ సుధ మధు, చంద్ర కళ, సుజిత్ సింగ్ ఠాకూర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటికి సంక్షేమం

- బీఆర్ఎస్

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రతి ఇంటికి సంక్షేమం ప్రతి మొఖంలో సంతోషం ఇదే మా విధానం, ఇదే మా నినాదం అని ఆర్మూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఆలూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆలూర్ మండల కేంద్రంలో బుధవారం గ్రామ పంచాయతీ ఆవరణలో నూతనంగా మంజూరైన బీడీ టేకేదారుల పింఛన్లను పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా పింఛన్లు అందుకున్న వారు మాట్లాడుతూ ఇన్ని సంవత్సరాల్లో బీడీ పరిశ్రమ గురించి, బీడీ కార్మికుల గురించి, టేకేదార్ల గురించి ఆలోచించిన ఏకైక నాయకుడు కేసిఆర్ ఒక్కరే అని అన్నారు. చేసుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కళ్లెం మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ దుమ్మజి శ్రీనివాస్ , గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు రెగుల్ల రజనీకాంత్, వెల్మ గంగారెడ్డి , బార్ల సంతోష్, గ్రామస్తులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



పింఛన్లు పంపిణీ చేస్తున్న ఆలూర్ శ్రీనివాస్‌రెడ్డి

లబ్దిదారులకు గొర్రెల పంపిణీ

నవతెలంగాణ-సిరికొండ

జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ సిరికొండ ప్రాథమిక పశువైద్య కేంద్రం ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో మంజూరైన గొర్రెలను లబ్దిదారులకు బుధవారం పంపిణీ చేశారు. మండలం లోని హుస్సేన్ నగర్ గ్రామానికి 9 గొర్రెల యూనిట్లు, తుంపల్లి గ్రామానికి 6 గొర్రెల యూనిట్లు, న్యావనంది గ్రామానికి ఒక యూనిట్ గొర్రెలు పంపిణి చేశారు. ఒక్కో యూనిట్ లో 20 ఆడ గొర్రెలు ఒక పొట్టేలు ఉంటుందని, మండల పశువైద్య అధికారి బాబురావు కాందారే తెలిపారు. గొర్రెలకు పి పి ఆర్ టీకాలు వేయడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో పశువైద్య సహాయకులు శ్రీనివాస్, సిబ్బంది సతీష్ మరియు ఆయా గ్రామాల గొల్ల, కుర్మ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.



పంపిణీ చేసిన గొర్రెలు

గంజ్‌లో కూరగాయల విక్రయం ప్రారంభం



నవతెలంగాణ-నిజామాబాద్ రూరల్

టిఎస్ఆర్టిసి చైర్మన్ నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ ఆదేశానుసారం గంజ్‌లో మల్కాపూర్ తండాలో రైతులు పండించి అంతర్ పంటల అమ్మకాలు బుధవారం ప్రారంభించారు. ఎంపీపీ బానోత్ అనూష ప్రేమ్ నాయక్ సర్పంచ్ హరిచంద్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు భానోత్ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో మల్కాపూర్ తండాలో రైతులు పండించిన అంతర్ పంటలు గంజ్ లో కూరగాయలు మధ్యాహ్నా 4గంటల నుండి అమ్మటకు మార్కెట్ కమిటీ సెక్రటరీ అనుమతిచ్చారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి అన్నం సాయిలు, పీఏసీఎస్ ముత్తకుంట మాజీ అధ్యక్షులు రాయడి బాల్ రాజ్, ఉపసర్పంచ్ మోతి, సర్పంచులు, గ్రామ పెద్ద మనుషులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను రేవంత్‌రెడ్డికి నివేదిస్తాం

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వారి డిమాండ్లను నెరవేర్చాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి హామీ ఇచ్చారు. జిల్లా కేంద్రంలోని ధర్నా చౌక్ వద్ద మూడు రోజులుగా సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. విద్యారంగంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల శ్రమ విలువైనదని, వారు చేస్తున్న డిమాండ్లు న్యాయబద్ధమైనవని ఆయన అన్నారు. స్వరాష్ట్రం వచ్చి దాదాపు దశాబ్దం గడుస్తున్నా కాంట్రాక్టు ఉద్యోగుల జీవితాల్లో ఎలాంటి మార్పు రాకపోగా ఉమ్మడి రాష్ట్రంలో కంటే ప్రస్తుతం వారి జీవితాలు మరింత దయనీయంగా మారాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. 2014 ఎన్నికల సమయంలో కాంట్రాక్ట్ ఉద్యోగులను



వినతిపత్రం అందజేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు

క్రమబద్ధీకరిస్తామని వారి జీతాలు గాని ఇతరత్రా ఉద్యోగ ప్రయోజనాలు, సదుపాయాలు కల్పిస్తామని హామీ ఇచ్చిన కెసిఆర్ ఆ హామీని గాలికి వదిలేశారని అన్నారు. డిమాండ్ల కోసం సమగ్ర శిక్ష ఉద్యోగులు చేస్తున్న రిలే నిరాహార దీక్షకు భవిష్యత్తులో వారి కార్యాచరణకు కాంగ్రెస్ పార్టీ వారికి పూర్తి మద్దతు ప్రకటిస్తుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నిజామాబాద్ నగర మాజీ మేయర్ ధర్మపురి సంజయ్, ఎన్ఎస్‌యుఐ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు వరదబట్టు వేణురాజ్, జిల్లా నాయకులు అష్రాఫ్ కిరణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం



ధాన్యచంద్‌కు నివాళి అర్పిస్తున్న కార్మికులు

నవతెలంగాణ నిజామాబాద్ సిటీ

మహారాణా ప్రతాప్ కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో మీసాల(కబడ్డీ)ప్రశాంత్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా క్రీడా దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా డాన్స్ స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు వినయ్, సీనియర్ ఫుట్‌బాల్ ప్లేయర్ చందు, హాకీ ప్లేయర్,వ్యాయామ ఉపాధ్యాయుడు స్వామికుమార్ పాల్గొన్నారు. క్రీడా పోటీల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. గెలుపు కోసం చివరి వరకు పోరాడాలని శిక్షణ సమయంలో సమయస్ఫూర్తి పాటిస్తూ ఆటపైన దృష్టి పెటూతే జీవితంలో విజయం సాధించడానికి తోడ్పడుతుందని తెలిపారు.

బోరు డ్రిల్లింగ్ పనులు ప్రారంభం

నవతెలంగాణ- జక్రాన్‌పల్లి

మండలంలోని బ్రాహ్మణపల్లిలోగల ఇంద్రనగర్ కాలనీలో 15వ ఫైనాన్స్ ద్వారా లక్ష పది వేలు రూపాయలతో బోర్ వేయించారు. ముఖ్య అతిథి ఎంపీపీ కుంచాల విమల రాజు హాజరై బోర్ వెల్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ లత దేవరాజు, ఎంపిటిసి పోతే రాజు, మండల్ కోఆప్షన్ బుల్లెట్ అక్బర్ ఖాన్ , కాలనీ వాసులు టిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఇందల్ వాయి మండలం లోని మల్లాపూర్ గ్రామానికి చెందిన ఎంపీల్లో పుష్ప కు 36 వేలు, బాకారం సురేష్ కు 12వేల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఒలింపిక్ జిల్లా ఉపాధ్యక్షులు, దర్పల్లి జడ్పీ టీసి బాజిరెడ్డి జగన్ మోహన్ బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు రఘునథన్ రాము, నాయకులు డీకోండ సుదిర్, తటిపాముల శ్రీనివాస్ గుప్త, తదితరులు పాల్గొన్నారు.

హరితహారం లక్ష్యాన్ని పూర్తి చేయాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

హరితహారంలో భాగంగా ప్రతి గ్రామంలో లక్ష్యాన్ని వెంటనే పూర్తి చేయాలని వచ్చినెలలో ఆడిట్ అధికారులు వచ్చే అవకాశము ఉందని ఇలాంటి లోటుబాట్లు లేకుండా పూర్తి చేసే విధంగా చూడాలని ఎంపిడిఓ రాములు నాయక్ అన్నారు. బుధవారం ఇందల్ వాయి మండల పరిషత్ కార్యాలయం లో ఉపాధి హామీ సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రాములు నాయక్ మాట్లాడుతూ... కూలీల సంఖ్య పెంచుతూ అడిగిన వారందరికీ హాని కల్పించే విధంగా చూడాలని అన్నారు. హరితహారంలో భాగంగా నాటిన, నాటవలసిన లక్ష్యాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఉపాధి పనుల వివరాలను అడిగి తెలుసుకుని సిబ్బందికి పలు సూచనలు, సలహాలను అందజేశారు. సమావేశంలో ఏపీవో పోశెట్టి, టెక్నికల్ అసిస్టెంట్లు, మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

ఆర్మూర్ నుంచి కేసీఆర్ పోటీ చేయాలి

- ఓట్లు బీసీలవి, పదవులు రెడ్డీలకా
- సర్పంచుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు గోర్త రాజేందర్

నవతెలంగాణ-నందిపేట్

దమ్మ్ముంటే సీఎం కేసీఆర్ ఆర్మూర్ నుంచి పోటీ చేయాలని సర్పంచుల సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు కొడతా రాజేందర్ డిమాండ్ చేశారు మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్మూర్ అసెంబ్లీ స్థానానికి కాంగ్రెస్ పార్టీ తరపున పదిమంది దరఖాస్తు చేసుకున్నామన్నారు. అధిష్టానం టికెట్ ఎవరికి ఇచ్చినా కలిసికట్టుగా పార్టీకి పనిచేస్తామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల చిన్న చూపు చూస్తోందని రానున్న ఎన్నికల్లో బీసీలంతా ఏకం కావాలని ఆయన కోరారు. ఓట్లు రాగానే రెడ్డి వర్గం అంతా బీసీల పాట పాడుతూ.. ఓట్లు వేసుకొని బీసీలకు అన్యాయం చేస్తున్నారన్నారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నుంచి ఆకుల లలిత ఎమ్మెల్సీతో బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్తే బీసీ బిడ్డకి ఇచ్చిన గౌరవం ఏంటో అని బిసి బిడ్డలంతా గమనిస్తున్నారన్నారు. ఇప్పుడు మళ్లీ సీఎం కేసీఆర్ గజ్వేల్ లో ఓటమి తప్పదని దీంతో కామారెడ్డి నుంచి పోటీ చేస్తానని చెబుతూ కామారెడ్డి లో గంప గోవర్ధన్ బిసి బిడ్డ కావడంతో ఆయనను అణిచివేయాలని సీఎం కేసీఆర్ చూస్తున్నాడని అన్నారు. దమ్ముంటే ఆర్మూర్ నుంచి రెడ్డి వర్గానికి చెందిన ఎమ్మెల్యే జీవన్‌రెడ్డిని తొలగించి ఆర్మూర్‌లో ఎమ్మెల్యేగా పోటీ చేయాలని సవాల్ విసిరారు. ఆర్మూర్లో పోటీ చేస్తే తమ బీసీల పవర్ ఏంటో రాష్ట్ర ముఖ్యమంత్రి కి చూపిస్తామని హెచ్చరించారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే జీవన్ రెడ్డి బీసీలపై సింహంలాగా, పులిలాగా గర్జిస్తున్నాడని బీసీలంతా ఏకమై రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేని తరిమేస్తామని ఆయన పేర్కొన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు పెంట ఇంద్రుడు, వైస్ గంగాధర్, పిప్పెర సాయిరెడ్డి, తుక్కన్న, బైండ్ల ప్రశాంత్, ఇసుబ్, జమీల్, గాదె శ్రీను, కాలగడ్డ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు హోంగార్డు ఎంపిక



హోంగార్డు అశోక్‌కు ప్రశంసాపత్రం అందజేస్తున్న కలెక్టర్, ఆర్టీవో

నవతెలంగాణ-వేల్పూర్

నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా మండల కేంద్రానికి చెందిన గుగ్గిల్ అశోక్ రన్నర్స్ క్లబ్ మెంబర్ రాష్ట్ర స్థాయిలో 100మి, 200మి, రాణించి జాతీయ స్థాయికి సెలెక్ట్ అయినందుకు, వేరు వేరు రాష్ట్రాలలో మారథాన్ ఈవెంట్‌లో పాల్గొని రాణించి నందుకు కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ కామారెడ్డి ఆర్‌టివో ఆఫీసర్ వాణి కలిసి అశోక్ ని సన్మానం చేశారు. రూ. 20వేల రూపాయలు క్యాష్ బహుమతిగా అందజేశారు. అశోక్ హెూంగార్డుగా ప్రస్తుతం కామారెడ్డి ఆర్‌టివో ఆఫీసులో విధులు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా కలెక్టర్, ఆర్‌టీవో కు అశోక్ కృతజ్ఞతలు తెలిపారు.

బైక్‌ను ఢీకొన్న టిప్పర్ లారీ



నవతెలంగాణ - మాక్లూర్

మండలంలోని దాస్ నగర్ సమీపంలో టిప్పర్ బైక్ ఢీ కొనడంతో ఇద్దరికీ గాయాలు అయిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని ముజయిద్దిన్ తన తల్లి సహిద బేగంతో బైక్‌పై వెళుతుండగా వెనుక నుంచి టిప్పర్ ఢీ కొనడంతో ముజయిద్దిన్ చేయి విరిగిందని, తల్లి సహిదా బేగంకు తలకు గాయాలు అయినట్లు తెలిపారు. క్షేత్ర గాత్రులను జిల్లా కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు. టిప్పర్‌ను మండల కేంద్రంలోని పోలీసు స్టేషన్ కు తరలించారు. పోలీసులకు ఫిర్యాదు రాలేదని తెలిపారు.

నిలిచిన సీసీ కాలువ పనులు

- రైతులకు అందని సాగునీరు



నిలిచిన పనులు

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కూనేపల్లి, బాగేపల్లి గ్రామాల మధ్య గల సీసీ కాలువ ను అర్ధాంతరంగా నిలిచిపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పలుమార్లు సంబంధితఅధికారులకు తెలియ చేసిన వారు నిర్లక్ష్యం వహిస్తున్నారని బాగేపల్లి గ్రామస్తులు పేర్కొన్నారు. గతంలో రైతుల సౌకర్యార్థం కల్యాపూర్ నుంచి కూనేపల్లి వరకు అప్పటి మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి సిసి కాలువను పూర్తి చేశారన్నారు. కూనేపల్లి నుంచి బాగేపల్లి గ్రామంమధ్య వరకు సిసి కాలువ నిర్మించి వదిలివేయడంతో సుమారు రెండు వందల ఎకరాలకు సాగునీరు అందడం లేదని వారు పేర్కొన్నారు. కేవలం 500 మీటర్ల సీసీ కాలువను పూర్తి చేసినట్లయితే బాగేపల్లిఖిఎ 200 ఎకరాలు సాగు అవుతాయని వారు పేర్కొన్నారు. ఎమ్మెల్యే కానీ, నీటిపారుదల శాఖ అధికారులు కానీ వెంటనే స్పందించి సీసీ కాలువ నిర్మాణాన్ని పూర్తి చేయాలని స్థానిక రైతాంగం కోరుతున్నారు.

ఏఎన్ఎంల సమస్యల పరిష్కారంలో కేసీఆర్ విఫలం

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

రెండవ ఏఎన్ఎంలు ఈనెల 16 నుండి సమ్మె నిర్వహిస్తున్న వారి సమస్యలు పరిష్కరించడంలో కెసిఆర్ ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఓమయ్య అన్నారు. కరోనా సమయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు, శాసనసభ్యులు, ప్రజా ప్రతినిధులు కరోనా బాధితులను పరామర్శించిన దిక్కు లేదని, ఆ సమయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కరోనా బాధితుల వద్దకు వెళ్లి మాత్రలిచ్చి వారికి ధైర్యం చెప్పి డాక్టర్లు, ఏఎన్ఎంలు ఇంటికి వెళ్లకుండా ఆస్పత్రులలోనే ఉంటూ కరోనా బాధితుల ప్రాణాలు కాపాడడం జరిగిందని ఇంత సేవ చేసినటువంటి సెకండ్ ఏఎన్ఎంలు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి మొరపెట్టుకున్న ఫలితం లేకపోవ డంతో సమ్మె నిర్వహిస్తున్నారని అన్నారు. వారిని తొలగిస్తు న్నట్టు అక్కడక్కడ ప్రభుత్వం, అధికారులు



భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. సమైక్య రాష్ట్రంలో కూడా కిరణ్ కుమార్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఏ ఒక్క ఉద్యోగికి నోటీస్ ఇవ్వలేదని కానీ ప్రస్తుతం సమ్మె చేస్తున్న రెండో ఏఎన్ఎంలకు నోటీసులు ఇవ్వడం అన్యాయ మని అన్నారు. ఇప్పటికైనా రెండవ ఏఎన్ఎం ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.